
అభ్యుదయం

RNI: TEL TEL /2019/12836

The Pride of Telugu national daily



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో
నియోజక వర్గాల వారిగా
విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ గురువారం 12-11- 2026 సంపుటి : 6 సంచిక : 265 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టు ఊహించని షాక్!



2లో

- ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు యూఏఈ కంపెనీలకు ఆహ్వానం
- రూ.లక్ష కోట్లతో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి
- యూఏఈ ఫుడ్ క్లస్టర్‌లో సిలాల్ కంపెనీ
- భాగస్వామ్యానికి సీఎం ఆహ్వానం

2024తో పోలిస్తే వైయస్ఆర్‌సీపీ ఓటింగ్ శాతం పెరిగింది

-దాడులు, అక్రమాలను దాటుకుని కేడర్ గట్టిగా పోరాడింది
-వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి



2లో




2లో

కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

- రూ.77,101 కోట్లకు పైగా నిధుల కేటాయింపులకు కేంద్రం ఆమోదం
- మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు
- యుగే యుగీన్ భారత్ మ్యూజియం నిర్మాణానికి రూ.3,230 కోట్లు

శ్రీశైలంలో నీళ్లున్నా.. రైతులకు కన్నీళ్లేనా?



3లో

- డ్యామ్‌లో 80 టీఎంసీలు ఉన్నయ్
- ఇంకా 25 టీఎంసీలు వాడుకోవచ్చు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- వనపర్తి 'ఇరిగేషన్'ఎదుట ధర్నా
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు ఆల, బీరం

వనపర్తి **అభ్యుదయం** 'శ్రీశైలం జలాశయంలో ఇప్పటికే 80 టీఎంసీల నీళ్లు ఉన్నాయి.. పంపుల ద్వారా 25 టీఎంసీలను వాడుకునే అవకాశం ఉన్నది. నిత్యం మూడు పంపులు నడిపి ఒక టీఎంసీ నీటిని ఎత్తిపోయవచ్చు.. రిజర్వా యర్లు, కాలువలకు చేరితే వారబందీ పద్ధతిలో సాగునీరు అందిచొచ్చు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచించడంలేదు.. పాలమూరు ఎత్తిపోతల పంపులు నిర్విరామంగా నడుపడం రేవంత్‌కు చేతగావడం లేదు.. నీళ్లు ఇవ్వలేని అసమర్థ సర్కార్‌తో రైతులు అరిగోస పడ్తున్నారు' అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

తెలంగాణ విద్యావిధానంలో సమూల మార్పులకు శ్రీకారం

- వచ్చే విద్యా సంవత్సరం నుంచే 10+2 విధానం అమలుకు చర్యలు
- నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం
- 9 నుంచి 12వ తరగతి వరకు ప్రత్యేక విద్యా విధానం
- ఆధునిక అవసరాలకు అనుగుణంగా పాఠ్యప్రణాళికలో మార్పులు
- ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు ధీటుగా తీర్చిదిద్దాలి
- విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మిగతా 2లో



హైదరాబాద్, **అభ్యుదయం**
తెలంగాణ రాష్ట్ర విద్యావ్యవస్థలో సమూల సంస్కరణలు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆధునిక కాలంలో వస్తున్న మార్పులు, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యావిధానాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యాశాఖపై అధికారులతో నిర్వహించిన సమీక్షలో రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన దిశానిర్దేశం చేశారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని ముఖ్య మంత్రి పేర్కొన్నారు. విద్యావిధానంలో మార్పులు తీసుకొచ్చే క్రమంలో ఏ ఒక్క విద్యార్థికీ నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సంస్కరణలను పకడ్బందీగా



ఆర్టీఐహెచ్ ద్వారా స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహిస్తున్నాం

- వరల్డ్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఆర్గనైజేషన్ సహకారించాలి
- సీఎం చంద్రబాబు

2 లో

రేవంత్‌రెడ్డి లాగా కావాలని ఎవరైనా కోరుకుంటరా? నిర్మల్ బీఆర్ఎస్ సభలో నిప్పులు చెరిగిన కేటీఆర్

మూడేండ్లలో నాలుగున్నర లక్షల కోట్ల అప్పు చేసిండు రేవంత్

కలుపుమొక్క కాంగ్రెస్‌ను నమ్మితే సంక్షేమం సర్వనాశనమైంది

ఎగ్గొట్టిన రైతుబంధు వేయాలి, రుణాలు లీషెడ్యూల్ చేయాలి

ఓట్లు, సీట్లు తప్ప నిధులు తెచ్చే సోయి బీజేపీ ఎంపీలకు లేదా?

దమ్ముంటే మోదీ ఇంటిముందు వాళ్లు ధర్నా చేయాలి: కేటీఆర్

ముఖ్యమంత్రికి రైతుల యాతనపై కన్నా నా గడ్డం మీదే ఫికర్

- కృష్ణా, గోదావరిలో బంగారంగా పారిన నీళ్లు ..
- కండ్ల ముందే వదిలేసి, కరువును తెచ్చి పెట్టిన కాంగ్రెస్
- రెండు నదుల్లో కలిపి వెయ్యి టీఎంసీలు దిగువకు!..
- కుప్పం వరకు కృష్ణా నీటిని తరలించుకున్న ఏపీ
- గోదావరి పక్కనున్నా నిర్మల్‌లో కరువు ఎందుకు?
- ప్రకృతి విపత్తు కాదు, ఇది వికృత పాలకుల పాపం
- అష్టగ్రహాల దుష్ట కూటమి కాంగ్రెస్- బీజేపీ..

2లో మిగతా



హైదరాబాద్, **అభ్యుదయం**
: కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్ల 'ఆంధ్రా ప్రాజెక్టులకు నీళ్లు.. తెలంగాణకు ఎక్కిళ్లు' అన్నట్టుగా పరిస్థితి తయారైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కృష్ణా, గోదావరి జలాల వినియోగంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దారుణంగా విఫలమైందని విమర్శించారు. ఫలితంగా రెండు నదుల్లో కలిపి దాదాపు 1,000 టీఎంసీల నీరు దిగువకు తరలివెళ్లిందని చెప్పారు. ఆ నీటిని ఏపీ మళ్లించుకుంటున్నదని, శ్రీశైలం నుంచి 750 కిలోమీటర్ల దూరంలోని కుప్పం వరకు తీసుకెళ్లిందని తెలిపారు. తెలంగాణలో మాత్రం రైతుల పొలాలు ఎండిపోతున్నాయని ఆగ్రహం ం

మిగతా 2లో

కుటుంబ రాజకీయాలకు ప్రత్యామ్నాయమే లక్ష్యం



2లో

- యువతకు 60 శాతం అవకాశాలు
- అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం
- పరివర్తన రాజనీతి పార్టీ' (టీఆర్పీ)ని ప్రకటించిన విజయసాయిరెడ్డి

నేషనల్ క్లీన్ సిటీ కేటగిరీలో విజయవాడకు అవార్డు

- విజయవాడకు జాతీయస్థాయిలో మూడో ర్యాంకు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నారాయణ, అధికారులు ఆంధ్రప్రదేశ్‌కు ఆరు
- పురస్కారాలు.. విశాఖకు మొదటి ర్యాంకు,



2లో

తెలంగాణ విద్యావిధానంలో సమూల మార్పులకు శ్రీకారం

అమలు చేయాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే 10o2 విద్యావిధానాన్ని అమలు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు పటిష్టమైన పునాదులు కల్పించడంతో పాటు ఉన్నత తరగతుల్లో వారి భవిష్యత్తుకు ఉపయోగపడే విద్యను అందించాల్సిన అవసరం ఉందన్నారు.

9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉన్నత విద్యా దశగా పరిగణించి, విద్యార్థుల ఆసక్తులు, సామర్థ్యాలకు అనుగుణంగా ప్రత్యేక విద్యా విధానాన్ని (రాజూవవెఖ్యుశ్రీఅంవవ జుఎబఘ్అశీఅ) అందించడంపై దృష్టి సారించాలని సూచించారు. 12వ తరగతి నుంచి నైపుణ్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యతోపాటు ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యా విధానంలో మార్పులు తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులను ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించాలని, తరగతి గదులు, బోధనా సదుపాయాలు, ఇతర విద్యా వనరులను మెరుగుపరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలపై తల్లిదండ్రుల్లో నమ్మకం పెరిగేలా విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని, సంస్కరణల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్ర విద్యావ్యవస్థను నాణ్యత, నైపుణ్యం, సమాన అవకాశాలకు ప్రతీకగా నిలిపేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు.

గమనిక: మీరు అందించిన సమాచారం ఆధారంగా వార్తను విస్తరించాను. సమీక్షలో పాల్గొన్న అధికారుల పేర్లు, సమావేశ తేదీ, ఇతర నిర్ణయాలు అందిస్తే వాటిని కూడా జోడించి మరింత సమగ్ర వార్తగా రూపొందించగలను.

శ్రీశైలంలో నీళ్లున్నా.. రైతులకు కన్నీళ్లేనా?

విమర్శించారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఇరిగేషన్ ఇంజినీరింగ్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యలో మెరుపు ధర్నా చేపట్టారు. దేవరకద్ర, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్‌తో కలిసి నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు సింగిరెడ్డి నివాసం నుంచి ఇరిగేషన్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. పాలమూరు బిడ్డ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే ప్రాజెక్టులు నింపి సాగునీరు అందిస్తారని రైతులు ఆశించారని తెలిపారు. కానీ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తారనుకోలేదని అన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో ఉన్న నీటిని కేఎల్ఐ పంపుల నుంచి ఎత్తిపోస్తే కాలువల ద్వారా పారి వనపర్తి, చిన్నంబావి, వీపనగండ్ల, పెద్దమందడి మండలాల్లోని పంటలకు నీరు అందుతుందని తెలిపారు.

కుటుంబ రాజకీయాలకు ప్రత్యామ్నాయమే లక్ష్యం

విజయవాడ, భీమోదయం: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవించింది. మాజీ రాజ్యసభ సభ్యుడు వి. విజయసాయిరెడ్డి 'పరివర్తన రాజనీతి పార్టీ' (పీఆర్పీ) పేరుతో నూతన రాజకీయ పార్టీని అధికారికంగా ప్రకటించారు. విజయవాడలోని ఏ-1 కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం 11 గంటల 11 నిమిషాలకు నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ పేరు, జెండా, అజెండాను ఆవిష్కరించారు. పార్టీ జెండాను తెలుపు, కాషాయ రంగులతో రూపొందించారు. జెండా మధ్యలో ధర్మచక్రాన్ని ఏర్పాటు చేశారు. పార్టీని సంక్షిప్తంగా పీఆర్పీ గా పిలవనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న కుటుంబ ఆధారిత రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా తమ పార్టీ పనిచేస్తుందని విజయసాయిరెడ్డి ప్రకటించారు. రాజకీయాల్లో యువతకు 60 శాతం అవకాశాలు కల్పిస్తామని, నాయకత్వ బాధ్యతలు చేపట్టేలా ప్రోత్సహిస్తామని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారం, విద్య, ఉపాధి, వ్యవసాయం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, నీటి నిల్వ సామర్థ్యం పెంపు, ప్రజల ఆదాయాలు మెరుగుపరిచే చర్యలు తమ పార్టీ ప్రాధాన్య అంశాలని వివరించారు.

రాయలసీమ పౌరుషం, ఆత్మగౌరవాన్ని కాపాడుతూనే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.ద

కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం పలు కీలక ప్రాజెక్టులు, పథకాలకు ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో మొత్తం రూ.77,101 కోట్లకు పైగా నిధుల కేటాయింపులకు సంబంధించిన నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో ఢిల్లీలో యుగే యుగీన్ భారత్ మ్యూజియం నిర్మాణం, నోయిడా-గ్రేటర్ నోయిడా మెట్రో విస్తరణ, ఎరువుల సబ్సిడీ, సూక్ష్మ పరిశ్రమలకు క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ వంటి అంశాలు ఉన్నాయి.సాక్షి కార్టూన్ల సంచిక

నోయిడా మెట్రో విస్తరణకు గ్రీన్ సిగ్నల్

నోయిడా, గ్రేటర్ నోయిడా ప్రాంతాల్లో ప్రజా రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో ఆక్వా లైన్ మెట్రో విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. నోయిడా సెక్టార్-51 నుంచి గ్రేటర్ నోయిడా సెక్టార్-04 వరకు మొత్తం 8.449 కిలోమీటర్ల మేర కొత్త మెట్రో కారిడార్ నిర్మించనున్నారు. ఈ మార్గంలో ఐదు ఎలివేటెడ్ మెట్రో స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు.ఇక ఈ విస్తరణ పూర్తయితే నోయిడా, గ్రేటర్ నోయిడా పరిధిలోని మొత్తం మెట్రో నెట్‌వర్క్ 71.878 కిలోమీటర్లకు చేరుకోనుంది. నోయిడా సెక్టార్-61 వద్ద బ్లూ లైన్ మెట్రోతో ఇంటర్‌చేంజ్ సదుపాయం అందుబాటులోకి రానుంది. దీంతో ప్రయాణికులు ఇతర ప్రాంతాలకు సులభంగా చేరుకునే అవకాశం ఉంటుంది.

ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఏపీలో అపారమైన అవకాశాలు

అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. చిత్తూరు జిల్లాలో దుబాయికి చెందిన ఫ్లోర్‌మాస్టర్ పరిశ్రమ గ్రౌండింగ్ విషయం కూడా ఇరువురి మధ్య ప్రస్తావనకు వచ్చింది. ఫుడ్ క్లస్టర్ లో త్వరితగతిన నిర్ణయం తీసుకునేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు యూఏఈ మంత్రి తౌక్ మర్రిని కోరారు. అలాగే మారిటైమ్, ఏరో స్పేస్, డిఫెన్స్ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యూఏఈతో కలిసి పనిచేసేందుకు ఏపీ సిద్ధంగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు.

భోగాపురం విమానాశ్రయం అద్భుతంగా ఉంది:

ఏపీలో నూతనంగా నిర్మించిన భోగాపురం విమానాశ్రయం అద్భుతంగా ఉందని యుఏఈ మంత్రి అబ్దుల్లా బిన్ అల్ తౌక్ మర్రి ముఖ్యమంత్రితో అన్నారు. సుందరమైన విమానాశ్రయాన్ని ఏపీలో నిర్మించిన సీఎం చంద్రబాబుకు అభినందనలు తెలిపారు. భారత తూర్పు తీరంలో పెట్టుబడులు పెట్టేందుకు యూఏఈ ఆసక్తిగా ఉందని.. తమ దేశ పెట్టుబడులకు ఏపీ కీలక ప్రాంతం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఏపీకి బ్లూచిప్ కంపెనీలు, గూగుల్ లాంటి డేటా సెంటర్లు రావటం శుభపరిణామం అని అన్నారు. పెట్టుబడులను రాబట్టే విషయంలో ఏపీకి ఉన్న సామర్థ్యం ఏమిటో తెలుస్తోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రొయ్యలతో పాటు ఇతర ఆక్వా ఉత్పత్తుల దిగుమతులపై ఆలోచన చేస్తున్నట్టు యూఏఈ ప్రతినిధి బృందం తెలిపింది.

ఏపీలో పెట్టనున్న ఫుడ్ క్లస్టర్ లో పెట్టుబడులు పెట్టేందుకు యూఏఈకి చెందిన మరో 12 కంపెనీలు ఆసక్తిగా ఉన్నాయని సీఎంకు వివరించారు. ఈ భేటీలో యూఏఈకి చెందిన అధికారులు, కంపెనీల ప్రతినిధులు, ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

2024తో పోలిస్తే వైయస్ఆర్‌సీపీ ఓటింగ్ శాతం పెరిగింది

తాడేపల్లి, మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని పలు జిల్లాలకు చెందిన పార్టీ నాయకులు కలిశారు. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల తీరు, ఎన్నికల సందర్భంగా ఎదురైన పరిణామాలపై చర్చించారు. ఈ సందర్భంగా పార్టీ కేడర్ కసితో, గట్టిగా పోరాడిందని వైయస్ జగన్ అన్నారు. 2024 ఎన్నికలతో పోలిస్తే వైయస్ఆర్‌సీపీ ఓటింగ్ శాతం పెరిగిందని వైయస్ జగన్ వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ నుంచి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలోనూ అరాచకాలు, అన్యాయాలు జరిగినప్పటికీ ఓటింగ్ శాతం పెరిగిందన్నారు. ఎన్నికలు సజావుగా, స్వేచ్ఛగా జరిగి ఉంటే వైయస్ఆర్‌సీపీకి అనుకూలంగా మరింత భారీ ఓటింగ్ నమోదయ్యేదని పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమాలను ప్రజలంతా చూశారని, వారికి కూడా పరిస్థితులు బాగా అర్థమయ్యాయని వైయస్ జగన్ అన్నారు. ఎన్నికల అక్రమాల్లో చంద్రబాబు సరికొత్త పద్ధతులను తీసుకొచ్చారని, వైయస్ఆర్‌సీపీ విజయాలు సాధించిన చోట కూడా ఫలితాలను తారుమారు చేసే ప్రయత్నాలు జరిగాయని పేర్కొన్నారు. గతంలో స్థానిక ఎన్నికలపై వైయస్ఆర్‌సీపీపై నిందలు మోపి, ఇప్పుడు జరిగిన అరాచకాలను సమర్థించుకోవడం విడ్డూరమన్నారు.

పార్టీ నాయకులు తమ రాజకీయ జీవితంలో ఇలాంటి ఎన్నికల అక్రమాలను ఎప్పుడూ చూడలేదని చెప్పారు. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన రాష్ట్ర ఎన్నికల సంఘం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. లెక్కింపు కేంద్రాల్లో ఏజెంట్లకు బదులు బౌన్సర్లను ఏర్పాటు చేశారని, అభ్యర్థుల బంధువులను కిడ్నాప్ చేసి నామినేషన్ల ఉపసంహరణకు ఒత్తిడి తెచ్చారని తెలిపారు. లెక్కింపు సమయంలో చెల్లని ఓట్ల పేరుతో వైయస్ఆర్‌సీపీ ఓట్లు తొలగించడం, కరెంటు ఆపి ఫలితాలను తారుమారు చేయడం, వైయస్ఆర్‌సీపీ గెలిచిన చోట పదేపదే రీకౌంటింగ్‌లు నిర్వహించడం వంటి అక్రమాలు జరిగాయని నాయకులు తెలిపారు.

వైయస్ఆర్‌సీపీ కోరిన చోట రీకౌంటింగ్ చేయకుండా, అధికార పార్టీకి అనుకూలంగా అదనపు బ్యాలెట్ పేపర్లు ఇచ్చి గెలిపించేలా అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు. దాడులు, అక్రమాలు ఎన్ని ఎదురైనా వైయస్ఆర్‌సీపీ కేడర్ వెనక్కి తగ్గకుండా పోరాడిందని, ఈ ఎన్నికల్లో చంద్రబాబు చేయించిన దాడుల కారణంగా గ్రామ గ్రామానా బాధితులు ఉన్నారని నాయకులు వైయస్ జగన్ దృష్టికి తీసుకెళ్లారు.

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టు ఊహించని షాక్!

హైదరాబాద్: హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టు ఊహించని షాకిచ్చింది. వచ్చే మంగళవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోర్టులో హాజరు పరచాలని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌కు ఆదేశాలు జారీ చేసింది. అదేవిధంగా, శంషాబాద్ ఎమ్మార్వోను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్వయంగా కోర్టులో హాజరుపరచాలని స్పష్టం చేసింది.సాక్షి కార్టూన్ల సంచికన్యాయస్థానం ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న అధికారుల తీరుపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు సమన్లు జారీ చేసినప్పటికీ విచారణకు గైర్హాజరైన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, శంషాబాద్ ఎమ్మార్వోల వ్యవహారంపై న్యాయస్థానం తప్పుబట్టింది. వారి వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలన్న అభ్యర్థన పిటిషన్లను తోసిపుచ్చింది. 2024 సంవత్సరంలో శంషాబాద్ పరిధిలోని ఒక వివాదాస్పద భూమికి సంబంధించి హైకోర్టు ముందస్తు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఆ ఉత్తర్వులను లెక్కచేయకుండా హైడ్రా కమిషనర్ రంగనాథ్ తో పాటు స్థానిక రెవెన్యూ అధికారులు ఆ భూమి వద్దకు భారీగా తరలివెళ్లారు. అక్కడ ఉన్న నిర్మాణాలను ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా కూల్చివేయడమే కాకుండా, భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ఇది ప్రభుత్వ భూమి అంటూ అధికారిక బోర్డులను కూడా పాతారు.కోర్టు ఉత్తర్వులు అమల్లో ఉండగా ఇలా బోర్డు ఏర్పాటు చేయడంపై పలువురు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి గతంలోనే హైడ్రా కమిషనర్, రెవెన్యూ అధికారులకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ కావడంతో పాటు వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశాలు వెలువడ్డాయి.ఇవాళ జరిగిన విచారణకు సంబంధిత అధికారులు హాజరు కాకపోవడాన్ని న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. చేయాల్సిన అధికారులే స్వయంగా కోర్టు ఆదేశాలను ఉల్లంఘించడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.

ముఖ్యమంత్రికి రైతుల యాతనపై కన్నా నా గడ్డం మీదే ఫికర్

వ్యక్తంచేశారు. కేసీఆర్‌కు పేరొస్తదనే ఉద్దేశంతో 90 శాతం పనులు పూర్తయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ఈ కాంగ్రెస్ పూర్తిచేయలేదని, కేవలం రాజకీయ కక్షతో కాళేశ్వరాన్ని పడావు పెట్టారని ఆరోపించారు.

నిర్మల్‌లో బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుగర్జన సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలో ఎల్ నినో వల్ల కరువు రాలేదని, ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కార్ తెచ్చిందని, ఇది ప్రకృతి పగబడితే వచ్చిన కరువు కాదని, పాలకుల వికృతి తెచ్చిన కరువు అని స్పష్టంచేశారు. రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నా సీఎం రేవంత్‌రెడ్డి వారికి భరోసా ఇవ్వడమే లేదని పేర్కొన్నారు. నీళ్లిస్తానని, కరెంట్ ఇస్తానంటూ కనీసం ధైర్యం కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతులు కష్టాల్లో ఉంటే గ్రామాల్లో నాటకాలు వేయాలని సీఎం చెప్తున్నారని మండిపడ్డారు. ఆయనకు రైతుల జీవితం కంటే రాజకీయ ప్రయోజనమే ముఖ్యమని ఎద్దేవా చేశారు. 'రైతులకు ధైర్యం చెప్పడం చేతకాదు కానీ, కేటీఆర్ గడ్డం మీద మాత్రం రేవంత్‌రెడ్డికి ఫికర్ పట్టుకున్నది' అని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టి, అభివృద్ధి, సంక్షేమ సారథి కేసీఆర్‌ను మళ్లీ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

గోదావరి పారే నిర్మల్‌లో కరువెందుకు?

గోదావరి ఒరుసుకొని పారే నిర్మల్ జిల్లాలో తొమ్మిది కరువు మండలాలు ఎలా ఉంటాయని కేటీఆర్ విస్మయం వ్యక్తంచేశారు. జిల్లాలో కడెం, సదర్‌మాట్, శుద్ధవాగు, స్వర్ణ వంటి ప్రాజెక్టులు, సాగునీటి వనరులు ఉన్నా, కరువు పరిస్థితులు ఎందుకు ఏర్పడ్డాయని ప్రశ్నించారు. గోదావరిపూర్ మండలంలోని 27వ ప్యాకేజీ కింద గుండంపల్లి లక్ష్మీనరసింహ ఎత్తిపోతల పథకాన్ని తానే ప్రారంభించానని గుర్తుచేశారు. నది పకనే ఉన్నా, నీటిని ఎత్తిపోసి ప్రాజెక్టులు, కాలువల్లో నింపే ఏర్పాట్లు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. కడెం నుంచి నీటి విడుదల కోసం రైతులు ధర్నాలు చేస్తున్నారని చెప్పారు. ప్రాజెక్టులున్నా, రైతులు నీటికోసం ఆందోళన చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని నిలదీశారు. నిర్మల్ ప్రాంతంతో కేసీఆర్‌కు ప్రత్యేక అనుబంధం ఉన్నదని, 1990లో నిర్మల్ నియోజకవర్గ ఉపఎన్నిక సందర్భంగా కేసీఆర్ ఇకడికి వచ్చినప్పుడు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరిస్థితిని పరిశీలించారని గుర్తుచేశారు.

ప్రాజెక్టు గేట్ల నిర్వహణ సరిగా లేకపోవడం, ఆయిలింగ్ లేకపోవడం, సిల్ట్ పేరుకుపోవడం వంటి సమస్యలను అప్పుడే గుర్తించారని పేర్కొన్నారు. ఆ సమయంలోనే తెలంగాణ ప్రాంతానికి చెందిన సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితిపై కేసీఆర్ ఆందోళన వ్యక్తంచేశారని తెలిపారు. తెలంగాణకు నీళ్లు అందించాల్సిన ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, ఆ పరిస్థితిని మార్చాలని కేసీఆర్ తపించారని తెలిపారు.

నేషనల్ క్లీన్ సిటీ కేటగిరీలో విజయవాడకు అవార్డు

న్యూఢిల్లీ, విజయవాడ నగరపాలక సంస్థకు స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26లో మరోసారి జాతీయస్థాయి గుర్తింపు లభించింది. బుధవారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్.ఎం. ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26 పురస్కారాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆరు నగరాలు, పట్టణాలు వివిధ కేటగిరీల్లో అవార్డులు సాధించడం గర్వకారణమని తెలిపారు. ఇందులో విజయవాడకు జాతీయస్థాయిలో నేషనల్ క్లీన్ సిటీగా మూడవ ర్యాంకు వచ్చిందని, విశాఖపట్నంకు 10 లక్షలు అంతకంటే ఎక్కువగా ఉన్న జనాభా కేటగిరీలో మొదటి ర్యాంకు వచ్చిందని, గుంటూరు 3 లక్షల నుండి 10 లక్షలు జనాభా కేటగిరిలో మూడవ ర్యాంకు వచ్చిందని, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛత,వ్యర్థాల సమర్థ నిర్వహణ, గతంలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2024లో సూపర్ స్వచ్ఛ లీగ్ పురస్కారం అందుకున్న విజయవాడ, 2025-26లోనూ అదే ప్రతిష్టాత్మక కేటగిరీలో అవార్డును సాధించడం విశేషమని పేర్కొన్నారు.

ఆర్టీఐహెచ్ ద్వారా స్టార్టప్ కంపెనీలను ప్రొత్సహిస్తున్నాం


విశాఖపట్నం,ఆవిష్కరణలు, పరిశోధన, సృజనాత్మకతకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం, రాష్ట్రంలోని స్టార్టప్‌లు-పారిశ్రామికవేత్తలకు మేధో సంపత్తి హక్కులపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వరల్డ్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఆర్గనైజేషన్(విపో) డైరెక్టర్ జనరల్ డారెన్ టాంగ్‌తో సమావేశమయ్యారు. గురువారం నుంచి రెండు రోజుల పాటు సీఐఐ భాగస్వామ్య సదస్సులో జరగనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ చేరుకున్నారు. నోవోటెల్ హోటల్లో వరుస సమావేశాలు నిర్వహించారు. దీంట్లో భాగంగా సీఎం చంద్రబాబు విపో డీజీతో భేటీ అయ్యారు. విపో--ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఏర్పాటు, భాగస్వామ్య కార్యక్రమం ద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్ వ్యవస్థాపకులు, సూక్ష్మ-చిన్న-మధ్యతరహా పరిశ్రమలకు మేధో సంపత్తి హక్కులు (ఐపీఆర్), పేటెంట్లు, ట్రేడ్‌మార్క్‌లు, డిజైన్లు, సాంకేతిక పరిజ్ఞాన పరిరక్షణపై శిక్షణ అందించే అవకాశాలను చర్చించారు. రాష్ట్రంలోని చేనేత, హస్తకళలు, స్థానిక ఉత్పత్తులకు భౌగోళిక గుర్తింపు (జిఐ టాగ్) సాధించడం, ఇప్పటికే గుర్తింపు పొందిన ఉత్పత్తుల మార్కెట్ విస్తరణ, వాటి నాణ్యత-బ్రాండింగ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే అంశాలపై విపో సహకారాన్ని ముఖ్యమంత్రి కోరారు.

మరో పదేళ్లలో క్యాన్సర్ కనుమరుగు: ఆంథ్రోపిక్ సీఈఓ

ఏఐ అదుపు తప్పితే మానవాళికే ముప్పని కొందరు నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, టెక్ సంస్థల అధినేతలు కొందరు మాత్రం ఏఐతో అద్భుతాలు జరగనున్నాయని అంటున్నారు. మరో పదేళ్లలో ఏఐతో వైద్య రంగంలో అద్భుతాలు జరుగుతాయని ఆంథ్రోపిక్ సంస్థ సీఈఓ డారియో తాజాగా తెలిపారు. 'క్యాన్సర్, ఆల్జెమర్స్, గుండె జబ్బులు, మానసిక రుగ్మతలు వంటివన్నీ కనుమరుగవుతాయి' అని డారియో చెప్పారు. 'ఏఐతో కరెక్ట్‌గా ప్లాన్ చేసుకుంటే అద్భుతాల శకానికి ఆహ్వానం పలకవచ్చు. వందల సంవత్సరాలుగా ఇబ్బంది పెడుతున్న సమస్యలను పరిష్కరించవచ్చు' అని అన్నారు.

గతంలో గూగుల్ ఏఐ విభాగం బాస్ డెమిస్ హసాబిస్ కూడా ఇదే కామెంట్ చేశారు.

కొత్త ఔషధాలను వారాల్లోనే గుర్తించే శకం వస్తుందని చెప్పారు. రాబోయే పదేళ్లలో అన్ని రోగాలు కనుమరుగవుతాయని చెప్పారు. జీవపరిశోధనలు గణనీయంగా వేగం పుంజుకుంటాయని ధీమా వ్యక్తం చేశారు. ఏఐ అభివృద్ధి చెందాక ప్రపంచంలోని ప్రజలందరికీ అమెరికా అధ్యక్షుడి స్థాయి వైద్య సౌకర్యాలు ఉంటాయని మస్క్ కూడా గతంలో వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.



అన్నీ ఉత్తమాటలే..ఈ వాదనలను ఫార్మా రంగంలోని వారు తోసిపుచ్చారు. అవన్నీ నిరర్థక వ్యాఖ్యలేనని వర్టెక్స్ ఫార్మాసుటికల్స్ సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జెఫ్ లీడెన్ కుండబద్దలు కొట్టారు.

ఏఐ సాయంతో తాము 10 వేల రకాల డ్రగ్స్‌ను గుర్తించినా వాటిలో ఒక్కటి కూడా ఔషధాల అభివృద్ధికి అనుగుణంగా లేదని చెప్పారు. ఔషధ గుణాలన్న నూతన రసాయనాలను వెనువెంటనే గుర్తించినా క్లీనికల్ ట్రయల్స్‌కు కనీసం 12 ఏళ్లు పడుతుందని చెప్పారు. కాబట్టి 10 ఏళ్లలోనే రోగాలు కనుమరుగవడం అసాధ్యమని అన్నారు. నూతన ఔషధాల గుర్తింపు కోసం అవసరమైన లోతైన కార్యాకారణ జ్ఞానం, బయాలజీపై అవగాహన ఏఐకి ప్రస్తుతానికైతే లేదని అంటున్నారు.

ప్రియుడితో కలిసి కన్న కొడుకునే హత్య చేసిన తల్లి



బెంగళూరు: బెంగళూరులో దారుణం చోటు చేసుకుంది. వివాహేతర సంబంధాన్ని వ్యతిరేకించాడని ప్రియుడి,అ తని స్నేహితుల సాయంతో తల్లి కన్న కొడుకునే హత్య చేసిందో తల్లి. నమ్మించి గొంతుకోసిన ఈ ఘటన కర్ణాటకలోని బెళగావి జిల్లాలో చోటుచేసుకుంది. మృతుడిని బెంగళూరులోని ఆర్.టి. నగర్‌కు చెందిన విజయ్ నారాయణ్‌గా గుర్తించారు.విజయ్ తల్లి మీనా నారాయణ్ (బ్యూటీ పార్లర్ మేనేజర్) తన వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న మహారాష్ట్రకు చెందిన రాకేష్ జముని అనే వ్యక్తితో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తోంది. ఈ విషయం తెలిసిన విజయ్ తీవ్రంగా వ్యతిరేకించాడు. తమ బంధానికి విజయ్ అడ్డుగా ఉన్నాడని భావించి, అతడిని అంతమొందించేందుకు తల్లి, ఆమె ప్రియుడు కలిసి ప్లాన్ చేశారు. ఇందులో భాగంగానే కర్ణాటక రాజ్యోత్సవ వేడుకలు చూపిస్తామని విజయ్‌ని బెళగావికి రప్పించారు. నవంబర్ 1న (కర్ణాటక రాజ్యోత్సవ రోజు) జాతీయ రహదారి పక్కన ఉన్న నిర్మానుష్య ప్రాంతంలో మీనా, రాకేష్, రాకేష్‌కి చెందిన నలుగురు స్నేహితులు కలిసి విజయ్‌ని కర్ణాటక జెండాతో ఉరివేసి (గొంతు నులిమి) హత్య చేశారు.విజయ్ మొబైల్ ఫోన్ కాల్ డిటైల్ రికార్డ్స్ (జణ=) ఆధారంగా పరిశీలించగా, ఈ కుట్ర బయటపడింది. స్వయంగా అతని తల్లికే ప్రమేయం ఉన్నట్లు తేలడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో తల్లి మీనా,ప్రియుడు రాకేశ్, స్నేహితులైన సచిన్, మనోజ్, తమ్మన్న, ఏక్‌నాథ్ అనే ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.

విశాఖ సీఐఐ సమ్మిట్‌లో రూ.11లక్షల కోట్ల ఎంఓయూలు

కూటమి నేతలు



విశాఖపట్నం, నవంబర్ 11: విశాఖలో రేపటి నుంచి సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్-2026 జరగనుంది. ఈ సందర్భంగా సదస్సు ఏర్పాట్లను మంత్రి డోలా వీరాంజనేయ స్వామి, ఎంపీ శ్రీభరత్, కూటమి ఎమ్మెల్యేలు వంశీ కృష్ణ శ్రీనివాస్, విష్ణు కుమార్ రాజు పరిశీలించారు. అనంతరం నేతలు మీడియాతో మాట్లాడుతూ.. సీఐఐ సదస్సు వివరాలను వెల్లడించారు. ఆర్థిక రాజధాని, సుందర నగరం విశాఖ అని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. విశాఖలో 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు జరుగనుందని.. వరుసగా రెండోసారి ఇదే ప్రాంతంలో సదస్సు జరుగుతోందన్నారు. భారత ఉపరాష్ట్రపతితో పాటు సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు హాజరుకానున్నారని తెలిపారు.

ఈ సదస్సులో సుమారు రూ.11 లక్షల కోట్లకు ఎంఓయూలు జరగనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈరోజు సాయంత్రం సీఎం చంద్రబాబు విశాఖ వస్తున్నారని.. ఈరోజు జరిగే కొన్ని సమావేశాల్లో సీఎం పాల్గొంటున్నట్లు చెప్పారు. దేశానికి వచ్చే పెట్టుబడులలో రాష్ట్రానికి 25 శాతం పెట్టుబడులు వస్తున్నాయన్నారు. 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సును విజయవంతం చేయాలని మంత్రి డోలా వీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు.

విశాఖలో ప్రతిష్ఠాత్మకంగా 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సును నిర్వహిస్తున్నట్లు ఎంపీ శ్రీభరత్ తెలిపారు. 58 దేశాలు నుంచి విదేశీ ప్రతినిధులు, 18 దేశాల నుంచి మంత్రులు సీఐఐ సమ్మిట్‌కు హాజరవుతున్నారని చెప్పారు. ఎమ్ఎస్ఎమ్ సంస్థలు కొత్త ఆలోచనలతో వస్తున్నాయన్నారు. ఈ సమ్మిట్‌తో విశాఖకు అంతర్జాతీయంగా గుర్తింపు వస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అనేక పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. 3,500 మంది ప్రతినిధులు పాల్గొనేలా సీఐఐ సమ్మిట్‌లో ఏర్పాట్లు చేసినట్లు ఎంపీ వెల్లడించారు.

విశాఖలో సీఐఐ సదస్సు గర్వకారణం: ఎమ్మెల్యే విష్ణుకుమార్

31వ సీఐఐ సమ్మిట్ విశాఖలో జరగడం గర్వకారణమని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అన్నారు. దేశ విదేశాల నుంచి ప్రతినిధులు సీఐఐ భాగస్వామ్య సదస్సుకు వస్తున్నారన్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని వెల్లడించారు. దేశంలో విశాఖ అగ్రగామిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సదస్సులో రూ.11 లక్షల కోట్ల విలువైన ఎంఓయూలు కుదరనున్నాయని చెప్పారు. దాదాపు 2.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. 58 దేశాల నుంచి ప్రతినిధులు సదస్సుకు హాజరవుతున్నారన్నారు. మూడు పార్టీల కలయికతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 714 ఎంఓయూల ద్వారా రూ.22.60 లక్షల కోట్ల మేర పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఎంఓయూలలో 75 శాతం కార్యరూపం దాల్చాయన్నారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఒక్క భాగస్వామ్య సదస్సును మాత్రమే నిర్వహించారని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో మూడు సార్లు భాగస్వామ్య సదస్సు నిర్వహించామన్నారు. కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళ్తోందని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.

ఇలాంటి నీతి చంద్రబాబు కూటమికి ఎందుకు లేదు?: లక్ష్మీ పార్వతి



తాడేపల్లి: ఇతరుల వ్యక్తిగత జీవితాలపై మాట్లాడవద్దని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమను ఆదేశించారని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ పార్వతి తెలిపారు. అలాంటి నీతి చంద్రబాబు కూటమికి ఎందుకు లేదని ఆమె ప్రశ్నించారు.తాడేపల్లిలో లక్ష్మీపార్వతి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. "వారి కుటుంబాలను సరిగా చూసుకోకుండా వైఎస్ జగన్ వ్యక్తిగత జీవితంపై ఎందుకు ఆరోపణలు చేస్తారు? పవన్ కల్యాణ్ సైతం వైఎస్ జగన్ కుటుంబ సభ్యులపై మాట్లాడారు. సిగ్గు ఉంటే పవన్ కల్యాణ్ తన మాటలపై పునఃపరిశీలన చేసుకోవాలి. పవన్ కల్యాణ్ పబ్లిక్ లైఫ్‌లో ఉన్నప్పుడు తన వ్యక్తిగత జీవితం ఆదర్శంగా ఉండాలి. మహిళలపై జనసేన నేతలు, కార్యకర్తలు లైంగిక దాడులు చేస్తున్నారు. మహిళలపై అరాచకాలు చేస్తున్నారు.పవన్ జీవితం అందరికీ ఆదర్శంగా ఉండాలి. ఇతరుల జోలికి వెళ్లకూడదనీ, అబద్దాలు ట్రోల్స్ చెయకూడదని పవన్ ఏనాడైనా చెప్పారా? తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందంటూ చంద్రబాబు ఆరోపణలు చేస్తే పవన్ దాన్ని అందిపుచ్చుకున్నారు. వాస్తవాలతో పని లేకుండా ఇష్టానుసారం విమర్శలు చేశారు. అసలు పవన్ కల్యాణ్ ఎప్పటికీ లీడర్ కాలేరు. చంద్రబాబు చెంతన చేరి మరింత నీచ రాజకీయాలు చేయటం సిగ్గు చేటు. ప్రజలను గాలికి వదిలేసి చంద్రబాబు భజనలోనే పవన్ ఉన్నారు. సొంత పార్టీలోని మహిళలకు అన్యాయం జరిగినా పవన్ పట్టించుకోలేదు. గీతాంజలి అనే మహిళకు ఇంటి స్థలం వచ్చిందని చెబితే ట్రోల్స్ చేసి చంపేశారు. ఐ-టీడీపీ చేస్తున్న దారుణాలపై పవన్ ఎందుకు మాట్లాడరు? మహిళల జీవితాలతో ఆడుకుంటున్న చంద్రబాబును అదే మహిళలు రాజకీయ సమాధి చేస్తారు. చంద్రబాబులాంటి వ్యక్తిని పవన్ కల్యాణ్ ఆదర్శంగా తీసుకోవటం దుర్మార్గం. సొంత చెల్లెళ్లను కూడా కనీసం ఇంటికి పిలవని చంద్రబాబు పవన్‌కు ఆదర్శమా?" అని నిలదీశారు.

హెచ్1బీ వీసాదారులపై మరో పిడుగు..




ఐబీఎం షురూ చేసింది.. ట్రంప్ ప్రభుత్వం వీసా నిబంధనలను కఠినతరం చేయడంతో ఐబీఎం కీలక నిర్ణయం తీసుకుంది. తన కన్సల్టింగ్ విభాగంలోని చాలా మంది ఉద్యోగులకు హెచ్1బీ వీసా, గ్రీన్ కార్డ్ స్పాన్సర్‌షిప్ నిలిపివేయనుంది. ప్రభావిత ఉద్యోగులు అమెరికా వెలుపల పనిచేయవచ్చని, లేదంటే డిసెంబర్‌లోగా ఉద్యోగం వీడాలని సూచించింది. ఈ నిర్ణయంతో భారతీయ ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. దీఎ: ూూ.చీ.ఖబఖుతీ । 10 చీశీజ 2026 8:56ూవీ ూష్ణుతీవ: హెచ్1బీ వీసాదారులపై మరో పిడుగు.. ఐబీఎం షురూ చేసింది.. ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చినట్టు.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వీసాదారులపై విధించిన ఆంక్షలు ఇప్పుడు హెచ్1బీ ఉద్యోగులను రోడ్డున పడేసే పరిస్థితి దాపురించింది. ట్రంప్ ఎఫెక్ట్ టెక్ కంపెనీలపై మామూలుగా పడలేదు. ట్రంప్ ను మిడ్ టర్మ్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించినా.. ఇమ్మిగ్రేషన్, వీసాల విషయంలో ట్రంప్ అమలు చేసిన కఠిన నిబంధనలకు కంపెనీలన్నీ కూడా తమ వ్యాపారకోణంలో హెచ్1బీ వీసాలు సహా ఇతర వీసాదారులను తగ్గించే పనిని మొదలుపెట్టాయి. ఎందుకంటే హెచ్1బీ వీసాలపై ఆంక్షలు, పరిమితులు.. వారు దేశం దాటి వెళ్లి వస్తే నిరాకరణలు సహా ఎన్నో ఆంక్షలు అమలవుతున్నాయి.

ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అయితే అమెరికన్లకు ఉద్యోగాలు ఇవ్వకుండా కంపెనీలు హెచ్1బీ పేరిట విదేశీయులకు ఇస్తూ పొట్టకొడుతున్నాయని కంపెనీల లిస్ట్ నే బయటపెట్టి వార్నింగ్ ఇచ్చేశాడు. రేపొద్దున ఏదైనా జరగవచ్చు. అందుకే దిగ్గజ కంపెనీలన్నీ హెచ్1బీల విషయంలో వదిలించుకునే పనిని మొదలుపెట్టాయి. అవి తమ సొంత కంపెనీల్లో ఇన్నాళ్లు అమలు చేసిన తీరును ఇప్పుడు తమ అనుబంధ కన్సల్టింగ్ బిజినెస్ పరిధిలోనూ అమలు చేస్తుండడంతో హెచ్1బీ వీసాదారులైన ఉద్యోగులకు గట్టి దెబ్బ పడుతోంది.

ఆస్ట్రేలియా వెళ్లిన భారతీయ యువకుడు.. ఇప్పుడు ఆయన సాధించిన ఘనత ఏంటో తెలుసా? అమెరికాలో ఇప్పుడు విదేశీ ఉద్యోగులకు మెడమీద కత్తిపెట్టి ఎప్పుడు దేశం నుంచి పంపించేస్తారోనన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. అమెరికాలో ఇమ్మిగ్రేషన్ పై ట్రంప్ సర్కార్ విధించిన ఆంక్షలతో దిగ్గజ టెక్ కంపెనీలు కూడా తమ వ్యూహాలు మార్చుకుంటున్న పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో ప్రముఖ టెక్ దిగ్గజం ఐబీఎం ఊహించని నిర్ణయం తీసుకొని హెచ్1బీ ఉద్యోగులకు షాకిచ్చింది.

విజయసాయిరెడ్డి క్లాస్...పార్టీ పేరూ క్లాసే !



వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తన కొత్త పార్టీకి 'పరివర్తన రాజనీతి పార్టీ' (పీఆర్పీ)గా పేరు ప్రకటించారు. రాజకీయాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యమని చెబుతున్న ఆయన, కొత్త పార్టీలో చేరే నేతలు ఎవరు, క్లాస్ ఇమేజ్‌తో ప్రజల్లోకి ఎలా వెళ్తారన్నది ఆసక్తికరంగా మారింది. దీఎ: ూఖ్ఘుూ విజయసాయిరెడ్డి క్లాస్...పార్టీ పేరూ క్లాసే ! మొత్తానికి వైసీపీ మాజీ ఎంపీ మాజీ వైసీపీ నేత అయిన వి విజయసాయిరెడ్డి తన కొత్త పార్టీ పేరుని ప్రకటించారు. ఆ పార్టీకి పరివర్తన రాజనీతి పార్టీగా పేర్కొన్నారు. అంటే షార్ట్ కట్ లో పీఆర్పీ అన్నమాట. ఇక చూస్తే ఈ పార్టీ పేరు చాలా క్లాసిక్ టచ్ లో ఉంది అని అంటున్నారు. దాంతో కొత్త పార్టీ పేరు మీదనే అంతటా చర్చ సాగుతోంది. పరివర్తన రాజనీతి అన్నది చూస్తే కనుక కొత్త మార్పుని తీసుకుని వచ్చే ఉద్దేశ్యంతో ఆయన ఈ పార్టీ పెట్టారు అని చెప్పకనే చెబుతోంది. అయితే రాజకీయాల్లో పరివర్తన అన్నది ఎన్నికల్లో ప్రజలు వేసే ఓటు ద్వారానే వస్తుందా లేక రాజకీయ నాయకులలో మార్పు ద్వారా వస్తుందా అన్నది ఒక కీలకమైన చర్చనీయాంశం. ూశ్రీంశీ =ఘుఽ - హాట్ టాపిక్ : విజయసాయిరెడ్డి వెంట నందమూరి తారకరత్న భార్య ముందు నుంచి చెబుతున్నదే : ఇక విజయసాయిరెడ్డి అయితే ముందు నుంచి ఒకే మాట చెబుతున్నారు. రాజకీయాల్లో మార్పు అవసరం అని. అది నాయకుల నుంచి రావాలని అంటున్నారు. ఆ విధంగా తన పార్టీ ద్వారా ఆయన రాజకీయ మార్పుని కోరుకుంటున్నారు అని పేరుతోనే చెప్పేశారు. అంతవరకూ అయితే స్పష్టంగానే ఉంది. మరి పార్టీలో చేరే వారు ఎవరు అన్నది చూడాల్సి ఉంది. ఆ పార్టీ నుంచి ఈ పార్టీ నుంచి వచ్చి చేరే వారిని తీసుకుంటే కనుక పరివర్తన కాదు కొత్త సీసాలో పాత సారా అన్నట్లుగా ఉంటుందని అంటున్నారు. చూడబోతే వైసీపీ మాజీ నేతలు ద్వితీయ తృతీయ శ్రేణి నేతలు కొందరు ఈ పార్టీలో చేరుతున్నారు. మరి పాత నాయకులను చేర్చుకుని కొత్త పార్టీ అంటే విజయసాయిరెడ్డి చెప్పినట్లుగా పరివర్తన ఎలా వస్తుంది అన్నది చూడాల్సి ఉంది. ూశ్రీంశీ =ఘుఽ - బాబు విజనరీ కారు...జగన్ ప్రజా నేత కాలేరు ! ూఽజవతీఅంవఎవత్ మాస్ ఇమేజ్ తోనే : మరో వైపు రాజకీయాలు ప్రజలతో నేరుగా సంబంధం ఉన్నవి. అందువల్ల జన సమూహంలో కలిసి పోవాలంటే మాస్ టచ్ అవసరం. విజయసాయిరెడ్డి చూస్తే క్లాస్ ఇమేజ్ ఉన్న నాయకుడు. ఆయన రాజ్యసభకు నెగ్గిన ఎంపీగానే ఉన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లో జనం ఓట్లతో గెలిచిన వారు కాదు. ఆయన తెర వెనక నేతగా గుర్తింపు పొందారు. ఇపుడు ఆయన తెర ముందుకు వచ్చి పార్టీ పెట్టారు. అలా ఆయన క్లాస్ ఇమేజ్ తోనే జనంలోకి వస్తున్నారు. మరి ఆయన పార్టీ పేరు చూస్తే అది కూడా క్లాస్ టచ్ తోనే ఉంది అని గుర్తు చేస్తున్నారు. నాయకుడూ క్లాస్ ఇమేజ్ తో ఉండి పార్టీ పేరు కూడా క్లాస్ గా ఉంటే మాస్ తో నడిచే పాలిటిక్స్ లో ఇంధనం ఎలా అన్న ప్రశ్నలు వస్తున్నాయి.పార్టీ పేరు క్యాచీగా ఉంటే బాగుండేది అన్న చర్చ కూడా వస్తోంది. ఏపీలో ప్రస్తుతం ఉన్న పార్టీలు అయితే జనాలకు కనెక్ట్ అయ్యేలా టైటిల్స్ తో ఉన్నాయి.

తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు కార్యాచరణ చేపట్టాలి

ప్రతి గ్రామంలో నీటి వనరుల సంరక్షణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలి

జాబ్ కార్డుదారులందరికీ ఉపాధి కల్పించాలి.. అధికారుల నిర్లక్ష్యంపై కఠిన చర్యలు: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

ఆత్మకూరు, నవంబర్ 11రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే పటిష్టమైన ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో నీటి వనరుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు, ప్రతి ఇంటికి నల్లా ద్వారా సురక్షిత మంచినీరు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

ఆత్మకూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులతో తాగునీటి సరఫరా, వీబీ–జీ రామ్ జీ పథకం, గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో ఎదురయ్యే నీటి ఎద్దడిని ముందుగానే అంచనా వేసి గ్రామస్థాయిలో కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని తెలిపారు. గ్రామాల్లోని బావుల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి గ్రామాల్లో భూగర్భ జలమట్టాన్ని పరిశీలించి సంబంధిత నివేదికలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

ప్రతి జాబ్ కార్డుదారుడికి ఉపాధి కల్పించాలి

వీబీ–జీ రామ్ జీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి జాబ్ కార్డు కలిగిన కూలీకి ఈ పథకం ద్వారా ఉపాధి లభించేలా అవగాహన కల్పించి, పనుల్లో భాగస్వాములను చేయాలని అన్నారు. గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి, నీటి సంరక్షణ పనులను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి అమలు చేయాలని పేర్కొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే సస్పెన్షన్‌కు కూడా వెనుకాడబోనని స్పష్టం చేశారు. నీటిని వృథా చేస్తున్నట్లు ఫిర్యాదులు అందితే విచారణ జరిపి నిబంధనల మేరకు రూ.500 వరకు జరిమానా విధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.


తాగునీటితో పాటు విద్యుత్‌ను కూడా పొదుపుగా వినియోగించుకోవాలని, నీటి సంరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించాలని పిలుపునిచ్చారు. ప్రజల తాగునీటి అవసరాలు, రైతుల జీవనాధారం వంటి కీలక అంశాలపై ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి కోసం ప్రజల సెంటిమెంట్‌తో ఆడుకోవడం సరికాదని వ్యాఖ్యానించారు. వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించి, సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని సూచించారు.

భూగర్భ జలాల పరిరక్షణ, నీటి పొదుపు, ప్రతి ఇంటికి సురక్షిత మంచినీటి సరఫరా వంటి లక్ష్యాలను సాధించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు.

ప్రణవ్ బాబు చొరవతో నెరవేరిన మర్రిపెల్లి వాసుల కల

- ముఖ్య అతిథిగా డాక్టర్ మౌటం కుమారస్వామి చేతుల మీదుగా చౌక ధరల దుకాణం ప్రారంభం

కమలాపూర్ నవంబర్ 11 :
కమలాపూర్ మండలంలోని మర్రిపెల్లి గ్రామంలో చౌక ధరల దుకాణం (సబ్ సెంటర్) ప్రారంభమైంది. గ్రామ ప్రజల చిరకాల వాంఛ అయిన రేషన్ దుకాణాన్ని హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వొడితల ప్రణవ్ బాబు చొరవతో ప్రభుత్వం మంజూరు చేసింది. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి ముఖ్య అతిథిగా హాజరై, రేషన్ షాప్‌ను ఘనంగా ప్రారంభించారు. గతంలో గ్రామ సర్పంచి ఎన్నికల హామీ మేరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వోడితల ప్రణవ్ బాబు గ్రామాన్ని సందర్శించిన సమయంలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరారు. దానికి సానుకూలంగా స్పందించిన ప్రణవ్ బాబు, ఖచ్చితంగా రేషన్ దుకాణం మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. చెప్పిన మాట ప్రకారం ప్రణవ్ బాబు ప్రత్యేక చొరవ తీసుకుని సబ్ సెంటర్ మంజూరు చేయించడంతో గ్రామంలోని నిరుపేదల కష్టాలు తీరాయి.
?ప్రజల్లో ఉంటూ సమస్యలు తీరుస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌటం కుమారస్వామి



మాట్లాడుతూ.. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వోడితల ప్రణవ్ బాబు గెలుపోటములతో సంబంధం లేకుండా నిత్యం ప్రజల్లోనే ఉంటున్నారని కొనియాడారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ఆయన కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే తరతరాలుగా మరిపెల్లి వాసులు ఎదుర్కొంటున్న రేషన్ సమస్యను పరిష్కారం చేసి సబ్ సెంటర్ ప్రారంభంతో ఎన్నో ఏళ్ల నిరీక్షణ ఫలించడంతో మర్రిపెల్లి గ్రామస్థులు ఆనందోత్సవాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంచి, బాణసంచా కాల్చి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. తమ కష్టాలను తీర్చిన వోడితల ప్రణవ్ బాబుకు జీవితాంతం రుణపడి ఉంటామని ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇనుగాల రాజు, ఉప సర్పంచ్ తుమ్మల మమతా రమేష్, యువజన కాంగ్రెస్ కమలాపూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ చేరాల రోహిత్ కుమార్, వార్డు మెంబర్లు మారపల్లి రఘుపతి, తుమ్మల నరేష్, నరెడ్ల శీను, యాటకాల రమేష్, ఇనుగాల మౌనిక తిరుపతి, ఇనుగాల పద్మ స్వామి, మర్రిపెల్లి మాజీ సర్పంచ్ తుమ్మల బుచ్చి మల్లు, మాజీ ఉపసర్పంచ్ తుమ్మల తిరుపతి, నాయకులు నరెడ్ల స్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మల సంతోష్, యాటకాల రాజు, బూర్గుల స్వామి, నన్నే నరసింహస్వామి, తుమ్మల రాములు, కమలాపూర్ వార్డు మెంబర్ గంధసిరి అనిల్, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

30వ రోజుకు చేరిన ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె

హనుమకొండ నవంబర్ 11:
జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం)లోని 78 కేడర్ల ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేసి, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మె బుధవారం 30వ రోజుకు చేరుకుంది. సమ్మెకు ఏఐటీయూసీ సంపూర్ణ సంఘీభావం ప్రకటించింది.సమ్మె శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజేష్ ఖన్నా మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ ఉద్యోగులకు దీటుగా సేవలందిస్తున్నప్పటికీ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల కృషికి తగిన గుర్తింపు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, వారంతా క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే వరకు వంద శాతం గ్రాస్ వేతనం అందించాలని కోరారు. హెల్త్‌కార్డులు జారీ చేసి ఆరోగ్య భద్రత, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 2022 నుంచి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు



పేర్కొన్న ఐదు శాతం వేతన పెంపును తక్షణమే చెల్లించాలని కోరారు. నిత్యావసరాల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో చాలీచాలని వేతనాలతో ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పుట్ట మహేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుక్కుద్దీన్, రాష్ట్ర కోశాధికారి మొగిలి నరేష్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, ఆర్‌బీఎస్‌కే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ జి.రవీందర్, డాక్టర్ రామ్‌రాజ్, డాక్టర్ హరికృష్ణ, బద్రి వేణు, ఉద్యోగులు శ్యామ్, రాజేష్ గౌడ్, వెంకటేష్, రాకేష్, యాదవ్, అన్వేష్, సువర్ణ, వనజ, బైరి అశోక్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి కమలాపూర్‌లో ఎంజేపీ గురుకులాల జిల్లాస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

కమలాపూర్ నవంబర్ 11:
విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి, క్రమశిక్షణకు, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.

బుధవారం కమలాపూర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఎంజేపీ సంక్షేమ పాఠశాలలు, కళాశాలల జిల్లాస్థాయి వార్షిక క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. అండర్--14, 17, 19 బాలికల విభాగాల్లో నిర్వహిస్తున్న ఈ పోటీలకు అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాజ్యోతిని వెలిగించి లాంఛనంగా ప్రారంభించారు. వివిధ క్రీడాంశాల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థినుల్లో నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తమ విద్యాసంస్థలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.







కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంజేపీ హనుమకొండ జిల్లా డీసీఓ స్టెల్లా, కమలాపూర్ ప్రిన్సిపల్ సౌజన్య, ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీఓలు, వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.


పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నేత మేకల రవి

పేదల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ప్రజా ఉద్యమాల యోధుడు
మేకల రవి ఆశయాలను కొనసాగించాలి -- మందకుమార్ మాదిగ, చుంచు రాజేందర్

వరంగల్, నవంబర్ 11 పేదల పక్షపాతిగా, ప్రజా పోరాటాల యోధుడిగా జీవితాంతం నిరుపేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన కామ్రేడ్ మేకల రవి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జాతీయ నాయకుడు మందకుమార్ మాదిగ, దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ అన్నారు.

బుధవారం వరంగల్‌లోని శివనగర్‌లో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, మాజీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మేకల రవి దశదిన కర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేకల రవి చేసిన త్యాగాలు వెలకట్టలేనివని, జీవితాంతం పేదలకు నివాస స్థలాలు సాధించడంతో పాటు వారి హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడిన గొప్ప ప్రజానాయకుడని కొనియాడారు. అణగారిన



వర్గాల విముక్తి, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.మేకల రవి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రజా సంఘాలు, యువతపై ఉందన్నారు. నేటి యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పేదల హక్కుల సాధన కోసం పోరాట పంథాలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా మేకల రవి ఎప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోతారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కందికట్ల విజయ్ మాదిగ, న్యాయవాదులు వీరదాసు వెంకటరత్నం, మైదం జైపాల్‌తో పాటు పలువురు ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సత్వరమే ప్రారంభించాలి.

సిపిఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్.



గోవిందరావుపేట, నవంబర్ 11రాష్ట్ర ప్రభుత్వం
మండల వ్యాప్తంగా ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సత్వరమే సంబంధిత శాఖ అధికారులు వెంటనే ప్రారంభించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మండల పరిధి పసర గ్రామంలో గాంధీనగర్, దయ్యాలవాగు పరివాహక ప్రాంతంవంటి పొలాలకు చెందిన వరి పొలాలు కోసి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతోసమీపంలోని మైదానంలో రైతులు ధాన్యాన్ని ఆరవడం జరిగిందని ఆయన తెలిపారు, ఆరబోసిన ధాన్యాన్ని పసర సిపిఎంగ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి నాగరాజు నాయకులు పరిశీలించారు. రోజులు గడుస్తున్న ప్రభుత్వము ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం లేదని ఆయన ఆరోపించారు, అక్కడి రైతులు వరి కోసి సుమారు 15...

మండల స్థాయి ఎన్నికల వ్రాత పరీక్ష పోటీలు.



గోవిందరావుపేట, నవంబర్ 11(మండల కేంద్రంలోని బాలికల హైస్కూల్లో బుధవారం ఎన్నికల వాద పరీక్ష పోటీలో నిర్వహించడం జరిగిందిని ఇన్చార్జి ఉపాధ్యాయురాలు అన్నపూర్ణ తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ
ఈ కార్యక్రమంలో మండలంలోని హై స్కూల్స్ నుండి 23 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందని తెలిపారు క్విజ్ పోటీల్లో పసర జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ఏ అక్షిత ప్రథమ స్థానం, గోవిందరావుపేట బాలికల హై స్కూల్ విద్యార్థి ని మనస్విని ద్వితీయ స్థానం, గోవిందరావుపేటజడ్పిహెచ్ఎస్ బాలికల హైస్కూల్ కు చెందిన ఈ సాత్విక ఎస్సై వ్రాతపరీక్ష లో ద్వితీయ స్థానం సంపాదించడం జరిగిందని అన్నారు,పోటీల్లో ఈ సాత్విక్ జిహెచ్ఎస్ గోవిందరావుపేట మొదటి స్థానంలో రెండవ స్థానంలో ఎం సాయి చందన జడ్పీహెచ్ఎస్ పసర విజేతలుగా నిలిచారు, ఇరువురికి బహుమతి ప్రధానం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజలి, అన్నపూర్ణ,ఈ క లక్ష్మీనారాయణ ,తేజ, మల్లికార్జున్, సమ్మయ్య, ఎం ఆర్ సి స్టాప్ విష్ణు తదితరులు పాల్గొన్నారు, వీరందరికీ ఎలక్ట్రికల్ లిటరసీ క్లబ్స్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,

మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు
- జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



ములుగు నవంబర్ 11
మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు.బుధవారం భారత తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు సమీకృత జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జీతో కలిసి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడిగా, భారత తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. దేశంలో విద్యావ్యవస్థ బలోపేతానికి, విద్యావకాశాల విస్తరణకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరూ విద్య ప్రాముఖ్యతను గుర్తించాలని పేర్కొన్నారు. జాతీయ సమైక్యత, సామరస్యం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని ఆదర్శంగా తీసుకుని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి బి. రామ్మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. సిద్ధార్థ రెడ్డి, పరిపాలన అధికారి రాజ్‌కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యాయం అడిగితే అక్రమ అరెస్టులా..?

పేదల గొంతు నొక్కే ప్రయత్నం తగదు

- వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని అడిగినందుకు అర్ధరాత్రి అరెస్టులు
- అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించిన మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ నవంబర్ 11
కాజీపేట వైఎస్సార్ నగర్‌లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న నిరుపేద గుడిసెవాసులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేసినందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులను పోలీసులు అర్ధరాత్రి వేళ అరెస్ట్ చేయడాన్ని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ తీవ్రంగా ఖండించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ హక్కుల కోసం శాంతియుతంగా ప్రశ్నించిన పేద గుడిసెవాసులను, ముఖ్యంగా మహిళలను అర్ధరాత్రి వేళ ఇళ్లలోకి వెళ్లి అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పేదలు తమ సమస్యలను ప్రస్తావిస్తే అరెస్టులు చేయడమేనా ప్రజా పాలన అని ప్రశ్నించారు.ఎన్నికల సమయంలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ఆ హామీని నెరవేర్చాలని అడిగితే అక్రమ అరెస్టులకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. పేదల సంక్షేమమే లక్ష్యమని చెప్పుకుంటున్న ప్రభుత్వం, వారి సమస్యలను పరిష్కరించకుండా ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం ఏమిటని దుయ్యబట్టారు.
దశాబ్దాలుగా వైఎస్సార్ నగర్‌లో నివాసం ఉంటున్న పేదల భూములపై కబ్జాదారులు కన్నేశారని, వారికి అధికార పార్టీ నాయకులు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. పేదలను అక్కడి నుంచి ఖాళీ చేయించే ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు.
పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నాయకులు, వైఎస్సార్ నగర్ మహిళలు, కాలనీవాసులను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసి, పక్కా ఇళ్లు నిర్మించే వరకు



బీఆర్ఎస్ పార్టీ వారికి అండగా ఉంటుందని, క్షేత్రస్థాయిలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
అరెస్టయిన బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు వీరే..మాజీ కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, తండమల్ల వేణు, సుంచు కృష్ణ, కాటాపురం రాజు, దువ్వ కనకరాజు, బెదరకోట రంజిత్ కుమార్, బరిగెల వినయ్, పాలడుగుల శివకుమార్, నయీమ్ జుబేర్, మహమ్మద్ హుస్సేన్, సిద్ధు, కొండ్ర శంకర్ తదితరులు అరెస్టయ్యారన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా అభ్యర్థులను గెలిపించండి

అధికార పక్షానికి, విపక్షాలకు బుద్ధి చెప్పే అవకాశం: కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ , నవంబర్ 11: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేన అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. అధికార కాంగ్రెస్‌కు, ప్రజా సమస్యలపై స్పందించని ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పేందుకు ఈ ఎన్నికలను విద్యావంతులు అవకాశంగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ అభ్యర్థులు డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్, ఆకాశ్ కొల్లూరితో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుంచి ఆకాశ్ కొల్లూరి, నల్గొండ--ఖమ్మం--వరంగల్ స్థానం నుంచి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్‌ను బరిలోకి దించుతున్నట్లు కవిత తెలిపారు. పట్టభద్రులంతా తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకొని, ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. “కాంగ్రెస్ పార్టీ ఫ్యూజ్ ఎగిరిపోయింది. పొలం వద్ద ఫ్యూజ్ పోతే రైతులు కొత్తది వేసినట్లుగా, రాజకీయాల్లో కొత్త తరాన్ని ప్రోత్సహించాలి” అని వ్యాఖ్యానించారు.

సామాజిక న్యాయానికి ప్రాధాన్యం

సామాజిక న్యాయంలో భాగంగా రెండు స్థానాల్లోనూ బీసీ అభ్యర్థులకు అవకాశం కల్పించామని కవిత చెప్పారు. తమ అభ్యర్థులు చదువుకున్న యువకులని, ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాలతో అనుబంధం ఉన్న ఉద్యమకారులని పేర్కొన్నారు. రాజకీయ, ఆర్థిక నేపథ్యం లేకపోయినా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకొచ్చారని తెలిపారు. కుమ్మరి సామాజిక వర్గానికి చెందిన ఆకాశ్ కొల్లూరికి అవకాశం కల్పించామని చెప్పారు. మహిళా నాయకులు అభ్యర్థులకు వీరతిలకం దిద్ది ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.



ప్రలోభాలకు దూరంగా ఓటు వేయాలి


పట్టభద్రులు డబ్బులు తీసుకొని ఓటు వేస్తారనే అపవాదును తొలగించాలని కవిత పిలుపునిచ్చారు. విద్యావంతులు ప్రలోభాలకు లోనైతే వ్యవస్థలో అవినీతి మరింత పెరిగే ప్రమాదముందని అభిప్రాయపడ్డారు. భారీగా డబ్బు ఖర్చు చేసైనా తమ అభ్యర్థులను గెలిపించుకోవాలనే ధోరణిలో కాంగ్రెస్ ఉందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై పనిచేసే వారిని గుర్తించి, ఆలోచనతో ఓటు వేయాలని సూచించారు.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

తెలంగాణ బిడ్డలు ప్రపంచస్థాయికి ఎదగాలన్నదే లక్ష్యం
27 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నాం
కాజీపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హనుమకొండ , నవంబర్ 11:
తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందించి, ప్రపంచస్థాయిలో రాణించేలా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. విద్య ద్వారా సమాజంలో సమానత్వం, అభివృద్ధి సాధ్యమని, అందుకే విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని తెలిపారు.బుధ వారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజీపేట ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రాంగణంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల భవన నిర్మాణ నమూనాలను పరిశీలించారు.
అంతర్జాతీయ ప్రమాణాలతో సమీకృత పాఠశాలలు
ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ స్ఫూర్తి, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలకు అనుగుణంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమగ్ర కులగణన సర్వే విశ్లేషణలో వివిధ సామాజిక వర్గాల అభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తున్నట్లు స్పష్టమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ విద్యావ్యవస్థను ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా ఒక్కోదానికి సుమారు రూ.200 కోట్ల చొప్పున 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఒక్కో పాఠశాలను 20 నుంచి 25 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాల విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో 12వ తరగతి వరకు ఇంగ్లిష్ మీడియంలో చదువుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి వసతి కల్పిస్తామని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి అనేక పాఠశాలలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రతి నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ప్రతి శాసనసభ నియోజకవర్గానికి ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మంజూరు చేశామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రీప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు ఇంగ్లిష్ మీడియంలో విద్య అందించే





ఈ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ విధానంలో నిర్వహిస్తామన్నారు. డిజిటల్ విద్య, ఆధునిక బోధనా పద్ధతులు, ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణతో పాటు విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు.విద్యార్థులకు యూనిఫాం, బూట్లు, టై, పుస్తకాలు, నోట్‌బుక్స్, బ్యాగులు అందించడంతో పాటు ఇంటి నుంచి పాఠశాలకు రవాణా సౌకర్యాన్ని ప్రభుత్వమే కల్పిస్తుందని వివరించారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించి, క్రీడలు, ఇతర కార్యకలాపాల అనంతరం సాయంత్రం విద్యార్థులను ఇళ్లకు చేరుస్తామన్నారు. పిల్లలు నాణ్యమైన విద్యను అభ్యసిస్తూనే తల్లిదండ్రులతో సమయం గడిపేలా, కుటుంబ అనుబంధాలను కొనసాగించేలా ఈ విధానాన్ని రూపొందించామని పేర్కొన్నారు.

27 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 27 లక్షల మంది విద్యార్థులకు ఈ ఏడాది నుంచి అల్పాహార పథకాన్ని ప్రారంభించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. సెంట్రలైజ్డ్ కిచెన్లలో పరిశుభ్రమైన వాతావరణంలో అల్పాహారం తయారుచేసి, ఉదయం 8.30 నుంచి 9.30 గంటల మధ్య పాఠశాలలకు సరఫరా చేస్తున్నామని వివరించారు.

బొత్స కూతుర్ని ఓడించిన

నీరజకే జెడ్పీ పట్టం ?



బొత్స కూతుర్ని ఓడించిన నీరజకే జెడ్పీ పట్టం ? విజయనగరం జిల్లా జెడ్పీ చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుంది అన్నది ఇపుడు అతి పెద్ద చర్చకు తావిస్తోంది. ఉత్తరాంధ్రాలో మిగిలిన జిల్లాల సంగతి పక్కన పెడితే జెడ్పీ పీఠం కోసం రాజకీయ ప్రకంపనలే రేపిన జిల్లాగా దీనిని అంతా చూస్తూ వస్తున్నారు. దానికి కారణం సీనియర్ నేత బొత్స సత్యనారాయణకు చిన్న శ్రీనుకు మధ్య జెడ్పీ పీఠం కోసమే విభేదాలు వచ్చాయని తన కూతురు చైర్ పర్సన్ కావాలని అటు బొత్స ఇటు చిన్న శ్రీను ప్రతిష్టగా తీసుకోవడం వల్లనే పార్టీని ఆయన వీడిపోయారు అని కూడా అప్పట్లో చర్చ సాగింది. ఇక విజయనగరం జెడ్పీటీసీ ఎన్నికలు కూడా అదే వేడిని రగిలించాయి. ఏకంగా బొత్స కుమార్తె అనూషను గజపతినగరం అసెంబ్లీ నియోజకవరంలోని బొండపల్లిలో కూటమి అయిదు వేల ఓట్ల తేడాతో ఓడించి మరీ పెద్దాయనకు అలా చెక్ పెట్టేసింది. దీని వెనక చిన్న శ్రీను వ్యూహం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చాతుర్యం ఉందని కూడా చెప్పుకున్నారు. ఇంతకీ బొత్స అనూషను ఓడించినది ఎవరూ అంటే ఒక సాధారణ మహిళ. ఆమె పేరు పాశల నీరజ. రాజకీయాల్లో తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగిన బొత్స అనూష కేవలం జెడ్పీటీసీగానే కాదు ఏకంగా విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రేసులో ఉంటారని అంతా భావించారు. కానీ క్షేత్రస్థాయిలో సామాన్య మహిళగా గుర్తింపు ఉన్న పాశల నీరజ ఆమెకు గట్టి పోటీని ఇవ్వడమే కాదు ఓడించారు. దీని వెనక కూటమి పక్కా వ్యూహం ఉంది. స్థానిక మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో టీడీపీ కూటమి శ్రేణులు చేసిన ఆర్భాటాలు లేని ఇంటింటి ప్రచారం క్షేత్రస్థాయి సమీకరణాలు పాశల నీరజ విజయానికి ప్రధాన కారణంగా నిలిచాయి. అలా విజయనగరం జిల్లాలో అత్యంత పట్టున్న బొత్స కుటుంబానికి ఈ ఓటమి ద్వారా భారీ షాక్ ఇచ్చిన పాశల నీరజనే ఇపుడు జెడ్పీ పీఠం మీద కూర్చోబెడతారు అన్నది ప్రచారంలో ఉన్న సమాచారంగా ఉంది.లితాల్లో చాలా వ్యత్యాసం – విజయనగరం జిల్లా ఓట్ల లెక్కలు ఆసక్తికరం ూాఒజవతీఅంవఎవత్ రేసులో అగ్రభాగాన : జెడ్పీ చైర్ పర్సన్ పీఠం రేసులో ఇపుడు పాశల నీరజ చాలా ముందు వరసలో ఉన్నారు. ఆమెతో పాటు గెలిచిన కూటమి జడ్పీటీసీ సభ్యులలో చిన్న శ్రీను కుమార్తె మజ్జి సిరి సహస్ర, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు కుమార్తె కర్రోతు చంద్రకళ, పూజిత, ప్రవళి వంటి మరి కొందరు మహిళా నేతల పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లుగా రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అయితే ఈ పీఠం చిన్న శ్రీను కుమార్తెకే అని అనుకున్నారు. ఆమె కులం విషయంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు అయింది. దాంతో ఆమె తెర్లాం బీసీ రిజర్వుడ్ అయిన జెడ్పీటీసీ స్థానం నుంచి పోటీ చేశారు. దాంతో ఆమె విషయంలో ఏ రకమైన తీర్పు వస్తుంది అన్నది కూడా చర్చగా ఉంది.

రేవంత్ రెడ్డికి మెడికవర్ హాస్పిటల్స్‌పై ఉన్న శ్రద్ధ ప్రభుత్వ దవాఖానలపై ఎందుకు లేదు? : మన్నె క్రిశాంక్



సీఎం రేవంత్ రెడ్డికి మెడికవర్ హాస్పిటల్స్‌పై ఉన్న శ్రద్ధ ప్రభుత్వ దవాఖానలపై ఎందుకు లేదు? అని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు. 2 సంవత్సరాల్లో హెలికాప్టర్ వేసుకొని వెళ్లి 3 మెడికవర్ దవాఖానలను ప్రారంభించాడు. కానీ అదే 23 నెలల్లో అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ పనులు కేవలం 5 శాతం మాత్రమే చేశారని విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి 2025 జనవరి నెలలో అల్వాల్ టిమ్స్ దవాఖానను సందర్శించి, 90% పనులు పూర్తయ్యాయని, 2025 ఆగస్టు 31వ తేదీలోపు పనులు పూర్తి చేస్తామని తెలిపాడు.నిన్న (నవంబర్ 10, 2026వ తేదీన) మంత్రి దామోదర రాజనర్సింహ సందర్శించి, 95% పనులు పూర్తయ్యాయని, త్వరలో దవాఖానను ప్రారంభిస్తామని చెప్పాడు. అంటే జనవరి 2025 నుంచి నిన్నటి వరకు అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ పనులు కేవలం 5% మాత్రమే జరిగాయని మంత్రులు స్పష్టం చేసినట్లు అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ దవాఖానలపై శ్రద్ధపెట్టి సామాన్యుడికి ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంచాలన్నారు.


ప్రణబ్ ప్రధాని ఆశలు...సోనియా నెరవేర్చలేక పోయారా ?



ప్రణబ్ ప్రధాని ఆశలు...సోనియా నెరవేర్చలేక పోయారా ? ప్రణబ్ ముఖర్జీ ఈ దేశానికి ప్రథమ పౌరుడిగా అయిదేళ్ల పాటు పనిచేసిన మాజీ రాష్ట్రపతి. ఆయన పదవీ కాలం 2012 నుంచి 2017 దాకా సాగింది. ఆయన ఆర్థిక నిపుణుడు. అపర మేధావి, అలాగే నాయకత్వ లక్షణాలు విశేషంగా ఉన్న వారు, కాంగ్రెస్ లో దశాబ్దాల పాటు పనిచేసిన వారు. ఎన్నో కీలక మంత్రిత్వ శాఖలతో పాటు ఆర్థిక శాఖను సమర్థంగా నిర్వహించిన నేత. అలాంటి ప్రణబ్ ముఖర్జీ ప్రధాని ఎందుకు కాలేకపోయారు అన్నది ఒక చర్చగా నాటికీ నేటికీ ఉంది. 2020లో ప్రణబ్ ముఖర్జీ మరణించారు. ఇక ప్రణబ్ ముఖర్జీని మోడీ ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న తో సత్కరించింది. ూశ్రీంశీ =ముఒ – క్యాన్సర్ నుంచి అల్జీమర్స్ వరకు ఏ రోగాలు ఉండవు.. ఏఐతో అన్నీ మటాషేనట..! అవకాశాలు చేజారాయి : ప్రణబ్ ముఖర్జీ ప్రధానిగా ఈ దేశానికి అవాల్సిన సందర్భాలు ఎన్నో వచ్చాయి. అయితే ఆయనకు అదృష్టం కలసి రాలేదని అంటారు. ప్రణబ్ ముఖర్జీ ఇందిరాగాంధీకి ఇష్టమైన నాయకుడుగా ఉన్నారు. ఇందిరాగాంధీ మంత్రివర్గంలో ఆయన ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో ప్రభుత్వంలో ఆయన రెండవ అత్యంత కీలకమైన నాయకుడిగా ఎదిగారు. 1969లో ఇందిరాగాంధీ ప్రోత్సాహంతో ప్రణబ్ ముఖర్జీ రాజ్యసభకు ఎన్నికై జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆమె నమ్మకాన్ని చూరగొన్న ప్రణబ్ 1973లో కేంద్ర మంత్రివర్గంలో చేరారు. ఇలా చూస్తే ఆయన రాజకీయ జీవితంలో ఎన్నో పదవులు దక్కినా ప్రధాని మాత్రం దరి చేరలేదు అని అంటారు. : ఇక పీవీ నరసింహారావు 1991లో ప్రధాని అయ్యారు. ఆ సమయంలో ప్రణబ్ ముఖరీ పేరు కూడా వినిపించింది. 1991 మే 21న జరిగిన రాజీవ్ గాంధీ హత్య తర్వాత కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ సంక్షోభం ఏర్పడింది. అప్పటికే కాంగ్రెస్ దిగ్గజ నేతలుగా ఉన్న శరద్ పవార్, అర్జున్ సింగ్, ఎన్.డి తివారీ వంటి సీనియర్ల పేర్లతో పాటు ప్రణబ్ ముఖర్జీ పేరు కూడా అప్పట్లో ప్రధాని పదవి కోసం చర్చకు వచ్చింది. అలా అంతర్గత అధికార పోరులో ప్రణబ్ ముఖర్జీ చివరికి తగ్గి పీవీ నరసింహారావుకు అండగా నిలిచారు. పీవీ మంత్రివర్గంలో తనకే మళ్లీ ఆర్థిక శాఖ దక్కుతుందని ప్రణబ్ ముఖర్జీ బలంగా ఆశించారు. మన్మోహన్ సింగ్‌ను పీవీ ఆర్థిక మంత్రిగా నియమించారు. అయితే పీవీ 1995లో ఆయనకు విదేశాంగ శాఖ మంత్రిగా కూడా బాధ్యతలు అప్పగించారు. అలా ప్రధానిగా ప్రణబ్ కి ఒక చాన్స్ పోయింది అని అంటారు.భార్య మృతదేహాన్ని ముక్కలుగా చేసి పడేశాడు.. హత్య కేసులో ఎన్నారై దోషిగా నిర్ధారణ యూపీఏ హయాంలో : ఇక 2004 అలాగే 2009 ఎన్నికలల్లో గెలిచి రెండు సార్లు యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడింది.

విజయసాయి తలుపులు తెరచారు...

వైసీపీకి బిగ్ ఆఫర్



.వైసీపీకి బిగ్ ఆఫర్ వైసీపీ మాజీ నేత మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కొత్త పార్టీ ఏర్పాటుతో పాటు చేసిన కీలక వ్యాఖ్యలు చూస్తే టార్గెట్ వైసీపీ అని అర్థం అవుతోంది. ఇక ఆయన వెంట ఉన్న వారిలో వైసీపీ ద్వితీయ తృతీయ శ్రేణి నేతలు చూస్తే వైసీపీని ఆకట్టుకోవాలని చూస్తున్నట్లుగా అర్థం అవుతోంది. సహజంగానే వైసీపీ నుంచి వచ్చిన నేత కాబట్టి ఆయనకు అక్కడ నుంచే నేతల రాక ఉండొచ్చు అని అంటున్నారు. వైసీపీలో కీలకంగా పనిచేసిన అనుభవం ఉన్న విజయసాయిరెడ్డి వెంట ఇపుడు ఎంత మంది నేతలు వెళ్తారు అన్నది మరో చర్చగా ఉంది. ఇక విజయసాయిరెడ్డి కూడా ఎటువంటి డౌట్లూ ఎవరూ పెట్టుకోకుండా వైసీపీకి ఓపెన్ ఆఫర్ ఇచ్చేశారు. తన చూపు అంతా వైసీపీ వైపే అని చెప్పకనే చెప్పారు. విజయసాయిరెడ్డి వెంట నందమూరి తారకరత్న భార్య వైసీపీ నేతలు రావచ్చు : తన కొత్త పార్టీ పరివర్తన రాజనీతి లోకి వైసీపీని విజయసాయిరెడ్డి ఆహ్వానించారు. వైసీపీ వారు ప్రజా సేవ చేయాలనుకుంటే తన పార్టీలోకి రావచ్చు అని ఆయన ఓపెన్ ఆఫర్ ఇచ్చేశారు. తమ పార్టీ తలుపులు ఎపుడూ వైసీపీ నేతల కోసం తెరచే ఉంటాయని కూడా ఆయన అంటున్నారు. ఇక వైసీపీ మీదనే ఆయన విమర్శలు ఎక్కువగా చేయడం విశేషం. వైసీపీని ఇటుక ఇటుక పేర్చి నిర్మించడంలో తన వంతు శ్రమ కృషి కూడా ఎంతగానో ఉందని విజయసాయిరెడ్డి చెప్పారు. ఇంత చేసిన తనకు చివరికి దక్కిందేంటి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇక 2019 ఎన్నికలో వైసీపీ 151 సీట్లు సాధించింది అని ఆయన గుర్తు చేశారు. అదే వైసీపీ 2024 నాటికి కేవలం 11 స్థానాలకు ఎందుకు పడిపోయింది అని సూటిగానే ప్రశ్నించారు. ూశ్రీంశీ =ముఒ – బాబు విజనరీ కారు...జగన్ ప్రజా నేత కాలేరు !జగన్ మీద నేరుగానే విజయసాయిరెడ్డి విమర్శలు దట్టించారు. ప్రజలు మీరు ఇచ్చిన సంక్షేమాన్ని తిరస్కరించలేదు, అదే సమయంలో మీ అహంకారాన్ని తిరస్కరించారు అంటూ ఇప్పటిదాకా ఎవరూ చెప్పని విశ్లేషణ వినిపించారు. వైసీపీ ఎందుకు ఓటమి పాలు అయింది అంటే ఆ పార్టీ నుంచి ప్రత్యర్థుల నుంచి ఎన్నో రకాలైన వ్యాఖ్యానాలు వినిపించాయి. కానీ జగన్ అహంకారాన్ని జనాలు ఈ విధంగా ఓడించి గుణపాఠం చెప్పారు అన్నది అయితే ఎవరూ విశ్లేషించలేదు, ఒక్క విజయసాయిరెడ్డి మాత్రమే ఆ కోణంలో చూడగలిగారు, ఆయన ఓపెన్ గా దాని గురించి చెబుతున్నారు కూడా. ప్రజలకు నాయకులకు మధ్య హద్దులు పెట్టుకుని పరదాలు కట్టుకుని ఉంటే జనాలు ఎందుకు గెలిపిస్తారు అని కూడా విమర్శించారు. జగన్ కి నాయకత్వ లక్షణాలు లేనే లేవని కూడా ఘాటు విమర్శలను విజయసాయిరెడ్డి చేయడం విశేషం. ఇంతకీ వెళ్ళేందెవరు : ఇవన్నీ పక్కన పెడితే వైసీపీ నిర్మాణంలో తానూ కీలకం అని చెబుతూ ఆ పార్టీ పునాదుల నుంచి ఉన్నాను అని అంటున్న విజయసాయిరెడ్డి ఇపుడు కొత్త పార్టీ పెట్టారు. ఆయన పీఆర్పీలో చేరేది ఎవరు అన్న ప్రశ్నలు వస్తున్నాయి. వైసీపీ వారు ఎవరైనా వచ్చి చేరవచ్చు అని విజయసాయిరెడ్డి అంటున్నారు. వైసీపీనే ఆయన టార్గెట్ చేశారు. దాంతో ఆ పార్టీని వదిలి విజయసాయిరెడ్డి వెంట పెద్ద సంఖ్యలో నేతలు క్యూ కడతారా లేదా అన్నది చూడాల్సి ఉంది. ఏది ఏమైనా వైసీపీకి మరో కొత్త సవాల్ గా రాజకీయ ప్రత్యర్థిగా విజయసాయిరెడ్డి ఆయన పార్టీ వచ్చాయన్నది గుర్తుంచుకోవాల్సిందే అంటున్నారు.

డిసెంబర్ నుంచే డేంజర్ బెల్స్..



ఎల్‌నినో ప్రభావంతో డిసెంబర్ నుంచే హైదరాబాద్‌లో నీటి కష్టాలు మొదలయ్యే ప్రమాదం ఉందని జలమండలి అంచనా వేస్తోంది. సింగూరు, మంజీరా జలాశయాల్లో నీటి నిల్వలు 10 శాతానికి పడిపోవచ్చని హెచ్చరిస్తోంది. ముఖ్యంగా హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్ ప్రాంతాల్లో నీటి సరఫరాపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. దీఎ: ూ.చీ.ఖబఖితీ । 11 చీశీజ 2026 2:36ూవీ ూష్ముతీవ: డిసెంబర్ నుంచే డేంజర్ బెల్స్.. హైదరాబాద్ కు పొంచి ఉన్న పెను ముప్పు అప్పట్లో 2002 సంవత్సరం.. ఇప్పటికీ ఆ కరువు కరాళనృత్యం అందరి మదిలో ఉంది. తెలుగునాట తీవ్రమైన కరువొచ్చింది.. నీళ్ల కోసం బిందెలు సైకిళ్లకు కట్టుకొని పొలాల వద్దకు వెళ్లి మిగిలిన కాసిన్ని నీటిని తెచ్చుకొని జనాలు తమ అవసరాలు తీర్చుకున్న పరిస్థితి. అప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ చూసినా బిందెలు మోస్తూ వెళుతున్న దృశ్యాలే.... రైతులు అయితే పిట్టల్లా రాలారు. కరెంట్ లేక, తాగునీటి సౌకర్యం లేక జనాలు హరిగోస పడ్డారు. అంతటి తీవ్రమైన కరువు ఇప్పుడు ఎల్ నినోతో మరోసారి రాబోతోంది. ఈసారి హైదరాబాద్ మహానగరానికి అది పొంచి ఉంది. డిసెంబర్ నుంచే ఆ డేంజర్ బెల్స్ మోగనున్నాయి.. రేటు తక్కువ.. కార్లు కంఫర్ట్.. వియత్నం కార్లతో 30వేల జీతం.. హైదరాబాద్ ప్రజల గొంతులో ఇప్పుడు పచ్చి వెలక్కాయ పడింది. వేసవి దాహార్తి గురించి మనం ప్రతీ ఏడాదీ వింటూనే ఉంటాం.. కానీ ఈసారి వేసవి రావాల్సిన అవసరం కూడా లేదేమో అనిపిస్తోంది. చలికాలం ముగిసేలోపే అంటే సరిగ్గా డిసెంబర్ నెల నుంచే హైదరాబాద్‌కు 'కన్నీటి' కష్టాలు మొదలు కానున్నాయనే వార్త తెలంగాణ ప్రజలను.. ముఖ్యంగా నగరవాసులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఒకప్పుడు నిండుగా ప్రవహించే చెరువులు.. కుంటలతో కళకళలాడిన హైదరాబాద్ తాగునీటి వనరులు ఇప్పుడు బొట్టు నీటికి కూడా అల్లాడే పరిస్థితి దాపురిస్తోంది. హైదరాబాద్‌కు ప్రధానంగా తాగునీటిని అందించే సింగూరు.. మంజీరా జలాశయాల్లో నీటి నిల్వలు మునుపెన్నడూ లేనంతగా క్షీణించి పోతున్నాయి. డిసెంబర్ నాటికి ఈ రిజర్వాయర్లలో నీటి మట్టం కేవలం 10 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందన్న జలమండలి అంచనాలు గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్నాయి.ఈ నీటి సంక్షోభం ప్రభావం ప్రధానంగా పశ్చిమ హైదరాబాద్‌లోని ఐటీ సిటీలో భాగమైన హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్, నార్సింగి, కోకాపేట వంటి ఐటీ హబ్‌లపై దారుణంగా పడనుంది. శేరిలింగంపల్లిలో ఏకంగా 80 శాతం.. జూబ్లీహిల్స్‌లో 50 శాతం వరకు నీటి సరఫరా నిలిచిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. రోజుకు సుమారు 10 కోట్ల గ్యాలన్ల నీటి లోటు ఏర్పడితే.. ఉదయాన్నే లేచి కుళాయి తిప్పితే చుక్క నీరు రాకపోతే.. పిల్లలను స్కూళ్లకు.. ఉద్యోగాలకు పంపే కుటుంబాల పరిస్థితి ఎంత నరకప్రాయంగా మారుతుందో ఊహించుకోవడానికే భయమేస్తోంది. ూశ్రీంశీ =ముఒ – ఉదయం పోలీసులకు ఫిర్యాదు.. రూ.కోట్లు వెచ్చించి కొనుక్కున్న ప్లాట్లు.. 40 అంతస్తుల విలాసవంతమైన ప్లాట్లు ఉన్నా.. గొంతు తడుపుకోవడానికి గుక్కెడు నీళ్లు లేకపోతే ఆ అభివృద్ధికి అర్థమేముంది? పందల అడుగులు తవ్వినా భూగర్భ జలాలు ఊరని పరిస్థితి నెలకొంటుంది.. రోజువారీ అవసరాల కోసం ట్యాంకర్ల వెంట బకెట్లతో పరుగులు తీయాల్సిన దుస్థితి వస్తే సామాన్య.. మధ్యతరగతి కుటుంబాల బతుకులు మరింత భారమవుతాయి. కనీస అవసరమైన మంచి నీరు కూడా ఖరీదైన వ్యాపారంగా మారిపోకముందే.. ప్రభుత్వం, జలమండలి అధికారులు తక్షణమే స్పందించాలి. ప్రత్యామ్నాయ గోదావరి జలాల తరలింపు వేగవంతం చేసి.. లీకేజీలను అరికట్టి నగర దాహార్తిని తీర్చకపోతే.. నగరంలో వికాసం కాదు.. వినాశనమే మిగులుతుంది.



దూసుకెళ్లిన దేశీయ స్టాక్ మార్కెట్లు..

772 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్

: నేడు (బుధవారం) దేశీయ స్టాక్ మార్కెట్లు గత 8 నెలల గరిష్ఠ స్థాయిల వద్ద ప్రారంభమై, విదేశీ ఇన్వెస్టర్ల భారీ కొనుగోళ్లు, క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా తగ్గడంతో రికార్డు లాభాలతో ముగిశాయి. నవంబర్ నెలలో ఇప్పటివరకు చూస్తే క్రూడ్ ఆయిల్ పతనం, విదేశీ నిధుల ప్రవాహంతో సెన్సెక్స్, నిఫ్టీలు ఏకంగా 10% వరకు లాభపడటం విశేషం.

విదేశీ ఇన్వెస్టర్ల ఊహించని కొనుగోళ్లు: నవంబర్ 2 నుంచి నవంబర్ 9 మధ్య (కేవలం 6 ట్రేడింగ్ సెషన్లలో) విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు భారతీయ ఈక్విటీలలో ఏకంగా రూ. 53,739 కోట్ల నికర పెట్టుబడులు పెట్టారు. (2026 సంవత్సరంలో ఇప్పటివరకు ఖీ×లు మొత్తం రూ. 2.41 లక్షల కోట్లను వెనక్కి తీసుకున్నప్పటికీ, ఈ నవంబర్ ప్రవాహం మార్కెట్‌కు పెద్ద కొండంత మద్దతునిచ్చింది).

గ్లోబల్ స్టాక్స్ పతనం – భారత్‌కు కలిసివచ్చిన 'చీశీఅ-ూ×' హోదా: అమెరికాలో డేటా సెంటర్ల వ్యయంపై కాంగ్రెస్ నిబంధనల ఆందోళనలతో యుఎస్, దక్షిణ కొరియా, తైవాన్, జపాన్ వంటి మార్కెట్లలో 'ూ× స్టాక్స్' భారీగా అమ్ముడయ్యాయి. ఈ క్రమంలో ూ× యేతర దేశంగా భావించే భారత్ విదేశీ ఇన్వెస్టర్లకు సురక్షితమైన, ఆకర్షణీయమైన పెట్టుబడి గమ్యస్థానంగా మారింది. 2. క్రూడ్ ఆయిల్ (ముడిచమురు) ధరల పతనం: అంతర్జాతీయ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 92.44 డాలర్లకు పడిపోయింది. ఇరాన్‌పై సైనిక చర్యలు ఉండబోవని అమెరికా అధికారులు స్పష్టం చేయడంతో సరఫరా అంతరాయ భయాలు తొలగి, మంగళవారం బ్రెంట్ క్రూడ్ గత రెండు నెలల కనిష్ఠ స్థాయి అయిన 89.16 డాలర్లను కూడా తాకింది. ఇది భారత్ వంటి చమురు దిగుమతి దేశానికి ఆర్థికంగా పెద్ద ఉపశమనం. 3. సానుకూల గ్లోబల్ మార్కెట్ సంకేతాలు: ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా సూచీలు లాభపడటం, అలాగే అమెరికా స్టాక్ ఫ్యూచర్స్

పాంచ్ పటాకా!




ముంబై: భారత స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు వరుసగా ఐదో రోజూ లాభపడ్డాయి. గడిచిన ఐదు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 4,055.37 పాయింట్లు పుంజుకోగా.. నిఫ్టీ 1,261.75 పాయింట్లు బలపడింది. స్టాక్ మార్కెట్ వర్గాల సంపద ఏకంగా రూ. 20.81 లక్షల కోట్లు పెరిగింది. కాగా, బుధవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 383.55 పాయింట్లు ఎగిసి రెండు నెలలకు పైగా గరిష్ఠ స్థాయి 77,301.40 వద్దకు చేరుకుంది. నిఫ్టీ 149.75 పాయింట్ల వృద్ధితో 23,960.60 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 21 రాణించగా.. బీఈఎల్ 4.56 శాతం, టైటాన్ 4.28 శాతం ఎగబాకాయి. బీఎస్ఈలోని స్మాల్‌క్యాప్ సెలెక్ట్ సూచీ 2.40 శాతం వృద్ధి చెందగా.. మిడ్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 0.81 శాతం లాభపడింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ. 6.65 లక్షల కోట్లు పెరిగి రూ. 493.44 లక్షల కోట్లకు (5.2 లక్షల కోట్ల డాలర్లు) చేరుకుంది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల(ఎఫ్ఐఐ) కొత్త పెట్టుబడులు, ముడిచమురు ధరల తగ్గుదల ఇందుకు దోహదపడ్డాయి. ఎఫ్ఐఐలు నికరంగా రూ. 7,284.03 కోట్ల షేర్లను కొనుగోలు చేయగా.. దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు(డీఐఐ) మాత్రం రూ. 3,712.23 కోట్ల నికర విక్రయాలు జరిపారు.

రూపాయికి ఊరట: భారత కరెన్సీ విలువ మరింత పుంజుకుంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 29 పైసలు పెరిగి రూ. 94.46 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా డాలర్ బలహీనపడటంతోపాటు చమురు ధరల తగ్గుదల ఇందుకు తోడ్పడింది. కాగా, ఇంటర్బ్యాంక్ ఫారెక్స్ మార్కెట్లో బ్రెంట్ ముడిచమురు పీపా ధర ఒకదశలో 1.66 శాతం తగ్గి 101.87 డాలర్ల స్థాయిలో ట్రేడైంది.

40 ఏళ్ల వయస్సులో రోజూ రన్నింగ్ చేయవచ్చా..

నిపుణులు ఏం చెబుతున్నారు..?



40 ఏళ్ల వయసు దాటిన తర్వాత కూడా పరుగెత్తడం ప్రారంభించడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అయితే 25 ఏళ్ల వయసులో ఉన్నట్లుగా 45 ఏళ్ల వయసులో శరీరం వ్యాయామానికి స్పందించదు. అందుకే ఈ వయసులో పరుగును ప్రారంభించాలనుకునేవారు సరైన పద్ధతిని అనుసరించడం చాలా ముఖ్యం. పార్కులు, ఉదయం నిర్వహించే రన్నింగ్ క్లబ్బులు, వారాంతపు పరుగుల కార్యక్రమాల్లో 40, 50 ఏళ్ల వయసులో తొలిసారిగా పరుగెత్తడం ప్రారంభిస్తున్నవారు ఎక్కువగా కనిపిస్తున్నారు. ఇది మంచి పరిణామమే. మధ్య వయసులో వ్యాయామం ప్రారంభించినా గుండె ఆరోగ్యం, మొత్తం శారీరక ఆరోగ్యానికి ప్రయోజనాలు లభిస్తాయి. రక్తప్రసరణ మెరుగుపడడం, రక్తపోటు, కొలెస్ట్రాల్, రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండడానికి పరుగు సహాయపడుతుంది. ఎముకల బలాన్ని కాపాడడంతోపాటు కీళ్ల చుట్టూ ఉండే కండరాలు, కణజాలాలను దృఢంగా ఉంచుతుంది. ఒత్తిడిని తగ్గించి మానసిక స్థితిని, నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. రన్నింగ్ క్లబ్బుల్లో పాల్గొనడం వల్ల వ్యాయామం కొనసాగించేందుకు ప్రోత్సాహం కూడా లభిస్తుంది. 40 ఏళ్ల దాటాక రన్నింగ్ చేస్తే..

40 ఏళ్లు దాటిన తర్వాత శరీరంలో కొన్ని సహజ మార్పులు చోటుచేసుకుంటాయి. 30 ఏళ్ల వయసు నుంచే కండరాల పరిమాణం తగ్గడం ప్రారంభమవుతుంది. 60 ఏళ్ల తర్వాత ఈ ప్రక్రియ మరింత వేగవంతమవుతుంది. వేగం, శక్తిని అందించే కండరాల నరాలు ముందుగా బలహీన పడతాయి. వయసుతోపాటు స్నాయువులు, కండరాలను ఎముకలకు కలిపే కణజాలాలు గట్టిపడి వాటి స్థితిస్థాపకత తగ్గుతుంది. దీనివల్ల గాయాల ప్రమాదం పెరుగుతుంది. మహిళల్లో రుతువిరతి తర్వాత ఈస్ట్రోజన్ హార్మోన్ తగ్గడం వల్ల ఎముకల సాంద్రత, శరీర పునరుద్ధరణపై ప్రభావం పడుతుంది. ఇలాంటి సమస్యలు వస్తాయి. అందువల్ల పరుగును ప్రారంభించే ముందు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. చాలాకాలంగా వ్యాయామం చేయనివారు, గుండె, కీళ్లు లేదా రక్తపోటు సమస్యలు ఉన్నవారు వైద్యులను సంప్రదించాలి. అవసరమైతే రక్తపరీక్షలు, విశ్రాంతి సమయంలో ఈసీజీ, వ్యాయామ సమయంలో గుండె పరీక్షలు చేయించుకోవచ్చు. గతంలో మోకాలు, వెన్ను, చీలమండ గాయాలుంటే వైద్య నిపుణులు లేదా ఫిజియోథెరపిస్టుల సలహా తీసుకోవాలి. ఎముకల ఆరోగ్యం కోసం విటమిన్ డి, కాల్షియం స్థాయిలను కూడా పరిశీలించడం మంచిది. పాదాలకు సరిపోయే మంచి షూస్ ఎంచుకోవాలి.

రన్నింగ్ చేయాలనుకుంటే ముందు ఇవి పాటించాలి..

ప్రారంభంలో నడక, చిన్నపాటి పరుగును కలిపి చేయాలి. ఉదాహరణకు 30 సెకన్లు నెమ్మదిగా పరుగెత్తి, రెండు నిమిషాల పాటు నడవాలి. ఇలా వారానికి మూడు రోజులు సాధన చేస్తూ క్రమంగా పరుగెత్తే సమయాన్ని పెంచుకోవాలి. మాట్లాడేటప్పుడు పూర్తి వాక్యం చెప్పలేని స్థాయిలో వేగం ఉంటే దాన్ని తగ్గించాలి. వారానికి చేసే వ్యాయామ సమయం లేదా దూరాన్ని 10 శాతానికి మించి పెంచకూడదు. ప్రారంభంలో వరుస రోజులు పరుగెత్తకుండా మధ్యలో విశ్రాంతి తీసుకోవాలి. వారానికి రెండుసార్లు బలాన్ని పెంచే వ్యాయామాలు చేయాలి. స్క్వాట్స్, లంజెస్, స్టెప్‌అప్స్, గ్లూట్ బ్రిడ్జెస్, కాలిమడమలను పైకి లేపే వ్యాయామాలు, ప్లాంక్స్ ఉపయోగపడతాయి.

మీ డైట్‌లో స్వీట్ కార్న్ ఉందా..

అయితే మీ ఆరోగ్య సమస్యలకు మీరు చెక్ పెడుతున్నట్టే..!



స్వీట్ కార్న్..! అంటే తియ్యటి మక్కజొన్నలు..! కాలాలతో సంబంధం లేకుండా ఏడాదిలోని అన్ని సీజన్‌లలో ఈ తియ్యటి మక్కజొన్నలు లభిస్తాయి. ఈ మక్కజొన్నలను పచ్చివిగా తిన్నా, ఉడకబెట్టుకుని తిన్నా, ఇతర పదార్థాలతో కలిపి వండుకుని తిన్నా రుచిగా ఉంటాయి. రుచికి మాత్రమే కాదు, ఈ మక్కజొన్నలతో తయారు చేసుకునే పదార్థాలు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. అందుకే మీ డైట్‌లో స్వీట్ కార్న్ ఉంటే ఎన్నో ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. మరి అవేంటో తెలుసుకుందామా..?

లాభాలు

1. తియ్యటి మక్కజొన్నల్లో యాంటీ ఆక్సిడెంట్‌లు పెద్ద మొత్తంలో ఉంటాయి. ఇవి క్యాన్సర్‌కు కారణమయ్యే ఫ్రీరాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ముఖ్యంగా బ్రెస్ట్, లివర్ క్యాన్సర్‌కు చెక్ పెట్టడంలో యాంటీ ఆక్సిడెంట్స్ కీలక పాత్ర పోషిస్తాయి.

2. ఇక స్వీట్‌కార్న్ అంటేనే ఫైబర్‌కు చిరునామాగా చెప్పవచ్చు. వీటిలో ఉండే పీచు పదార్థం జీర్ణక్రియను మెరుగుపర్చడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. మలబద్ధకం, పైల్స్‌తో బాధపడుతున్న వారికి ఈ స్వీట్‌కార్న్ మంచి పరిష్కారమని చెప్పవచ్చు.

3. స్వీట్‌కార్న్‌లలో ఉండే విటమిన్-సి, కెరోటినాయిడ్స్, బయోఫ్లెవనాయిడ్స్ గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. వీటిలో ఉండే విటమిన్ బి-12, ఐరన్, ఫోలిక్ యాసిడ్‌లు రక్తహీనతకు చెక్ పెడుతాయి.

4. అదేవిధంగా తియ్యటి మక్కజొన్నల్లోని ఫాస్ఫరస్, మెగ్నీషియం, మ్యాంగనీస్, ఐరన్, కాపర్, జింక్ వంటి ఖనిజాలు.. ఎముకలు, కిడ్నీల పనితీరు మెరుగుపడేలా చేస్తాయి.

5. నిత్యం ఒత్తిళ్లతో పనిచేసే వారికి స్వీట్ కార్న్ మంచి మందులా పనిచేస్తుంది. అందులో ఉండే ఫినోలిక్ ఫైటో కెమికల్స్ హైపర్ టెన్షన్‌ను తగ్గించడంలో బాగా పనిచేస్తాయి.

6. స్వీట్ కార్న్‌లు చాలా వేగంగా జీర్ణమవుతాయి. అందువల్ల శరీరానికి తక్షణమే కావాల్సినంత శక్తి వస్తుంది. అందువల్ల స్వీట్‌కార్న్‌ను ప్రతిరోజూ కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకుంటే ఆరోగ్యం ఆహ్లాదకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

30 ఏళ్ల వయస్సులో గర్భం దాల్చడం కష్టమవుతుందా.. అండాల సంఖ్య తగ్గుతుందా..?



మహిళల్లో వయసు పెరిగే కొద్దీ అండాల సంఖ్య సహజంగానే తగ్గుతూ ఉంటుంది. ఇది వృద్ధాప్య ప్రక్రియలో భాగం. స్త్రీ జన్మించినప్పటి నుంచే అండాల సంఖ్య పరిమితంగా ఉంటుంది. వయసు పెరుగుతున్న కొద్దీ ఈ సంఖ్య క్రమంగా తగ్గుతుంది. గర్భధారణ విషయంలో వయసు ఒక ముఖ్యమైన అంశమే అయినప్పటికీ, 30 ఏళ్లు దాటిన తర్వాత గర్భం దాల్చడం తప్పనిసరిగా కష్టమవుతుందని భావించకూడదు. మహిళల మొత్తం ఆరోగ్యం కూడా వారి సంతానోత్పత్తి సామర్థ్యంపై ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా 30, 40 ఏళ్లలో అండాల సంఖ్య తగ్గడం వల్ల గర్భం దాల్చే అవకాశాలు తగ్గిపోతాయా అనే సందేహం చాలామందిలో ఉంటుంది. వయసును బట్టి అండాల సంఖ్య మారుతుందా..?

మహిళల్లో వయసును బట్టి అండాల సంఖ్య మారుతూ ఉంటుంది. యుక్త వయస్సులో ఉండే అండాల సంఖ్యతో పోలిస్తే, 30 ఏళ్ల వయసు వచ్చే నాటికి అది తగ్గుతుంది. ఆ తర్వాత 40, 50 ఏళ్ల వయసులోనూ ఈ సంఖ్య క్రమంగా తగ్గుతూ ఉంటుంది.

అయితే వయసు పెరిగే కొద్దీ అండాల సంఖ్య తగ్గడం సహజమే అయినప్పటికీ, దాని వల్ల 30 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు గర్భం దాల్చడం కష్టమవుతుందని చెప్పలేం.

కాబట్టి వయసు పెరిగిందనే కారణంతో గర్భధారణ సాధ్యం కాదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

20 ఏళ్ల వయస్సు నుంచే జాగ్రత్తలు పాటించాలి..

గర్భం దాల్చడానికి ఒక ఆరోగ్యకరమైన అండం సరిపోతుంది. అందువల్ల అండాల సంఖ్య గురించి మాత్రమే ఆందోళన చెందకుండా మొత్తం ఆరోగ్యంపై దృష్టి పెట్టడం ముఖ్యం. ముఖ్యంగా 20 ఏళ్ల వయసు నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలి. శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యంగా ఉంచుకోవడం, జీవక్రియ సంబంధిత ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడంపై శ్రద్ధ పెట్టాలి. వీటితోపాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా నిర్లక్ష్యం చేయకూడదు.

మానసిక ఆరోగ్యంపైనా శ్రద్ధ అవసరం..

20 ఏళ్ల వయసు నుంచే శారీరక, జీవక్రియ సంబంధిత, మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం భవిష్యత్తులో గర్భధారణ అవకాశాలకు తోడ్పడుతుంది. మహిళలు తమ ఆరోగ్యాన్ని సరిగ్గా చూసుకుంటే 30 ఏళ్లలోనే కాకుండా 40 ఏళ్ల వయసులోనూ గర్భం దాల్చే అవకాశం ఉంటుంది.

వయసుతోపాటు అండాల సంఖ్య తగ్గడం సహజమైన విషయమే అయినప్పటికీ, సంతానోత్పత్తి సామర్థ్యాన్ని అండాల సంఖ్య ఒక్కటే నిర్ణయించదు. అందువల్ల మహిళలు చిన్న వయసు నుంచే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు.

మాతృభూమి ట్రైలర్ రిలీజ్ చేసిన సల్మాన్ ఖాన్



ముంబై: లడాక్‌లోని గల్వాన్‌లో భారత, చైనా సైనికుల మధ్య ఘర్షణ జరిగిన విషయం తెలిసిందే. అయితే ఆ ఘటన ఆధారంగా మాతృభూమి సినిమాను సల్మాన్ ఖాన్ తీశారు. ఆ ఫిల్మ్‌కు చెందిన ట్రైలర్(మీఖ్ఫ్‌తీబఎష్ట్రబఎఱ ౧తీఖఅశ్రీవతీ)ను రిలీజ్ చేశారు. తన ఎక్స్ అకౌంట్‌లో సల్మాన్ ఆ ట్రైలర్ పోస్టు చేశారు. అపూర్వ లఖియా ఈ ఫిల్మ్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. హీరోయిన పాత్రలో చిత్రాంగద సింగ్ నటిస్తున్నది. ఫుల్ యాక్షన్ భరిత సన్నివేశాలతో చిత్రాన్ని నిర్మించినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. దేశ సరిహద్దుల్లో గల్వాన్ లోయలో చైనీస్ పీపుల్స్ లిబరేషన్ ఆర్మీతో 2020లో జరిగిన ఘర్షణ తెలిసిన విషయం తెలిసిందే. ఆ ఫైట్‌లో కొందరు సైనికులు వీరమరణం పొందారు. ఆ సైనికుల కథ ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు. సల్మాన్ ఖాన్ వీరోచిత సైనిక కమాండర్ పాత్రను పోషించారు. సరిహద్దు వద్ద తుపాకులు వాడకుండా, భౌతికంగా శత్రు సైనికుల్ని ఎదుర్కొన్న సన్నివేశాలను ట్రైలర్‌లో చూపించారు. ఈ ఫిల్మ్ ఇరు దేశాల సైనికులకు చెందిన కథ అని సల్మాన్ ట్రైలర్ లాంచింగ్ సందర్భంగా చెప్పారు. ఈ సినిమా కథలో నెగటివ్ సందేశం లేదని, కానీ ఇరు దేశాల సైనికులు ఆ పరిస్థితిలో చిక్కుకున్నప్పుడు జరిగిన సంఘర్షణే మాతృభూమి చిత్రమని సల్మాన్ తెలిపారు. తొలుత ఈ సినిమాకు బ్యాటిల్ ఆఫ్ గల్వాన్ అని పేరు పెట్టారు. కానీ ఆ తర్వాత టైటిల్‌ను మాతృభూమిగా మార్చారు.ఈ సినిమాకు ప్రొడ్యూసర్‌గా ఉన్న సల్మాన్.. మాతృభూమి బయోపిక్ చిత్రం కాదన్నారు. సరిహద్దులో జరిగిన ఘర్షణ సందర్భాన్ని తీసుకుని చిత్రాన్ని తీశామని, భారత్, చైనా సైనికులు ఇందులో ఉన్నారని, ఇదేమీ మన సంబంధాలను దెబ్బతీయదని, సల్మాన్ సినిమా తీశాడు కాబట్టి ఇండియాపై అటాక్ చేద్దామని చైనా చెప్పదని పేర్కొన్నాడు. 2020, జూన్ 15వ తేదీన జరిగిన గల్వాన్ ఘర్షణలో సుమారు 20 మంది భారతీయ సైనికులు మృతిచెందారు. అత్యాధునిక ఆయుధాలు వాడకుండానే ఇరు దేశాల సైనికులు కొట్టుకున్నారు. వాస్తవాదీన రేఖ దగ్గర జరిగిన ఆ ఘటన ఇరు దేశాల్లో ఉత్కంఠ వాతావరణాన్ని క్రియేట్ చేసింది. 16వ బీహార్ రెజిమెంట్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సంతోష్ బాబు పాత్రను సల్మాన్ పోషిస్తున్నారు.

సినిమా న్యూస్

ఇమ్రాన్ హష్మీ, జెనీలియా 'గన్‌మాస్టర్ జి9' ట్రైలర్ విడుదల.!



బాలీవుడ్ స్టార్ హీరో ఇమ్రాన్ హష్మీ, వర్సటైల్ నటి జెనీలియా దేశ్‌ముఖ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'గన్‌మాస్టర్ జి9' చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సినిమా ద్వారా ఇమ్రాన్ హష్మీ మరోసారి తనదైన శైలిలో యాక్షన్ మరియు రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు.ప్రముఖ దర్శకుడు ఆదిత్య దత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ హిమేష్ రిషిమియా సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పాటలు మరియు సంగీతం ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకోగా, తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది. ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, జెనీలియా జోడీ మొదటిసారి తెరపై నటిస్తుండటంతో వీరి మధ్య ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. అపర్శక్తి ఖురానా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని దీపక్ ముకుట్, హునార్ ముకుట్ మరియు సంగీత అహిర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా థియేటర్లలో విడుదల కానుంది.

బాలీవుడ్‌కు దూరమవుతున్న ప్రియాంక చోప్రా..




। గ్లోబల్ స్టార్‌గా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా జానాస్ మరోసారి భారతీయ సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా టాలీవుడ్‌లోకి ఆమె రీ ఎంట్రీ ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి'లో ప్రియాంక కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా ద్వారా చాలా ఏళ్ల తర్వాత దక్షిణాది ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఆమె.. ఇకపై తెలుగు సినిమాల్లోనూ వరుసగా నటిస్తారా? లేక మళ్లీ హాలీవుడ్ ప్రాజెక్టులకే పరిమితమవుతారా? అన్న ప్రశ్నలు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి.

అంతర్జాతీయ సినిమాలు, వెబ్ సిరీస్‌లతో బిజీగా ఉన్నప్పటికీ 'వారణాసి' వంటి భారీ ప్రాజెక్టుకు ఆమె అంగీకరించడం వెనుక కథలోని ప్రత్యేకత, రాజమౌళి దర్శకత్వ ప్రతిభ, సినిమాకు ఉన్న గ్లోబల్ స్కేల్ ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు.ప్రస్తుతం ప్రియాంక చోప్రా తన కెరీర్‌ను చాలా జాగ్రత్తగా ప్లాన్ చేసుకుంటున్నారు. కేవలం స్టార్ హీరోల సినిమాలు, భారీ బడ్జెట్ ప్రాజెక్టులు అనే కోణంలో కాకుండా.. తన పాత్రకు ఎంత ప్రాధాన్యత ఉంది? కథలో తన పాత్ర ప్రభావం ఎంత? సినిమా అంతర్జాతీయ ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశం ఉందా? అనే అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో టాలీవుడ్ నుంచి ఆమెకు మరిన్ని అవకాశాలు వచ్చే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నటనతో పాటు నిర్మాణ రంగంలోనూ ప్రియాంక చోప్రా తనదైన ముద్ర వేస్తున్నారు. తన సొంత నిర్మాణ సంస్థ పర్పుల్ పెబుల్ పిక్చర్స్ ద్వారా విభిన్నమైన కథలను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ క్రమంలోనే జాతీయ అవార్డు అందుకున్న మరాఠీ చిత్రం 'వెంటిలేటర్'కు సీక్వెల్‌గా 'వెంటిలేటర్ 2'ను ప్రకటించడం విశేషం.

ప్రియాంక కేవలం హిందీ సినిమాలకే పరిమితం కావాలనే ఆలోచనలో లేరని స్పష్టమవుతోంది. విభిన్న భాషలు, విభిన్న కథలు, విభిన్న ప్రేక్షకులను చేరుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు ఆమె ప్రాజెక్టుల ఎంపికను బట్టి అర్థమవుతోంది.అయితే ప్రియాంక చోప్రా బాలీవుడ్‌లో మళ్లీ ఎప్పుడు నటిస్తారనే ప్రశ్న కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఒకప్పుడు హిందీ చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయికగా కొనసాగిన ఆమె.. ప్రస్తుతం ఎక్కువగా హాలీవుడ్, అంతర్జాతీయ ప్రాజెక్టులపైనే దృష్టి సారిస్తున్నారు. దీంతో హిందీ సినిమాల్లో ఆమె కనిపించి చాలా కాలమైందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.దీంతో ప్రియాంక ఇకపై బాలీవుడ్ సినిమాలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.


'దాదా'లో సింగర్‌గా మారిన బాలయ్య.. 'దాదా ధమాకా'లో నందమూరి నటసింహం స్పెషల్ ట్రీట్!



నందమూరి బాలకృష్ణ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. వరుస విజయాలతో జోరు మీదున్న బాలయ్య.. ఇప్పుడు తన తదుపరి చిత్రం 'దాదా'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. డిసెంబర్ 24, 2026న క్రిస్మస్ కానుకగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో సినిమా నుంచి విడుదల కానున్న తొలి పాటకు సంబంధించిన ఆసక్తికరమైన విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో బాలకృష్ణ కేవలం నటించడమే కాకుండా తన గొంతును కూడా వినిపించనున్నారనే వార్త అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది.'దాదా' సినిమా నుంచి నవంబర్ 13, 2026న తొలి పాట 'దాదా ధమాకా' విడుదల కానుంది. టైటిల్‌కు తగ్గట్టుగానే ఈ పాటను ఫుల్ మాస్ ఎనర్జీతో రూపొందించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఈ పాటలో బాలకృష్ణ తనదైన స్టైల్‌లో స్టెప్పులు వేయనుండటం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. బాలయ్యతో పాటు బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి కూడా ఈ పాటలో సందడి చేయనున్నారు.

ఇంతియాజ్ అలీ 'ఓ సాథి రే' విడుదల తేదీ ఖరారు!

బాలీవుడ్ దర్శకుడు ఇంతియాజ్ అలీ కొత్త రొమాంటిక్ సిరీస్ 'ఓ సాథి రే' విడుదల తేదీ ఖరారైంది. అదితి రావు హైదరి, అవినాష్ తివారీ, అర్జున్ రాంపాల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సిరీస్ డిసెంబర్ 4న ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది. విడాకులు తీసుకోబోతున్న ఒక జంట ప్రయాణంలో ఎదురయ్యే ప్రేమ, అసమానతలు, భావోద్వేగాల సంక్లిష్టతలను ఈ సిరీస్ అత్యద్భుతంగా ఆవిష్కరించనుంది.ఈ ప్రాజెక్ట్‌ను విండో సీట్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఇంతియాజ్ అలీ, మోహిత్ చౌదరి, శిబాశిష్ సర్కార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. దీనికి ఇంతియాజ్ అలీ సృష్టికర్తగా వ్యవహరించగా, ఆరిఫ్ అలీ దర్శకత్వం వహించారు. ఈ కథ గురించి ఇంతియాజ్ అలీ మాట్లాడుతూ, విడిపోవడానికి సిద్ధమవుతున్న జంట మధ్య కూడా ప్రేమ ఏ విధంగా పెరుగుతుందో ఈ సిరీస్ చూపిస్తుందని తెలిపారు. నెట్‌ఫ్లిక్స్ ఇప్పటికే ఈ సిరీస్‌కు



సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేయగా, ప్రేక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి.